ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 09, జనవరి 2025 16 పేజీలు



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- వీసీలో పాల్గొన్న మంత్రులు సీతక్క కొండా సురేఖ

2వ పేజీలో...

# తెల్లకాగితంపై.. తెల్లారుతున్న.. బతుకులు

లక్కీ భాస్కర్... కొద్ది నెల క్రితం రిలీజ్ అయిన ఈ తెలుగు సినిమా సూపర్ హిట్టు... ఈ సినిమాలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథానాయకుడు ఓ బ్యాంకులో క్యాషియర్ గా పని చేస్తాడు... తన అవసరాల కోసం తాను పనిచేసే బ్యాంకులో యాజమాన్యానికి తెలియకుండా అవసరానికి డబ్బు వాడుకుంటూ... తెలివిగా బయటపడుతూ కోటి రూపాయలు సంపాదించి విదేశాలకు చెక్కేస్తాడు... రెండున్నర గంటల నిడివిగల ఈ లక్కీ భాస్కర్ రీల్ స్టోరీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బొమ్మ బ్లాక్ బాస్టర్ అయింది...నిజ జీవితంలో రీలుకెక్కని ఓ లక్కీ ప్రసాదం రియల్ స్టోరీ ఇది..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ప్రభాత వార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకారం చొరవతో గుట్టు చప్పుడు కాకుండా నిధులు దిగమింగి అక్రమంగా ఎదిగిన తీరు పై నేటికీ కూడా పదిమంది గుమ్మికూడితే సహకారంలో అక్రమాల గురించే చర్చ జరుగుతుంటుంది. పాలమ్మినా... పూలమ్మినా... ఎంతో కష్టపడ్డా... అంటూ తెలంగాణ రాష్ట్రంలో ఓ ఎమ్మెల్యే చెప్పే డైలాగ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో చాలా ఫేమస్... అమాయకుల సహకారంతో చొరవతో అందలమెక్కిన ఈ లక్కీ మ్యాన్ కి కూడా ఇటువంటి డైలాగులు చెబుతూ ఆర్థిక దోపిడీలో ముందు వరసలో నిలుస్తున్నారు.గడచిన గత కాలపు సహకారం అక్రమాల నుండి పుట్టిన "కన్నింగ్ గ్రూప్" కరప్షన్ కథలను ఎంత వర్ణించినా తక్కువే.వారి ధనకాంక్షకి చిన్న కారు, సన్నకారు, గిరిజన రైతులు బలవుతున్న తీరు కళ్ళకు కట్టినట్లు మండలంలో కనబడుతుంది. చిన్న సన్న కారు,అమాయక ఆదివాసీ, గిరిజన రైతులు "కన్నింగ్ గ్రూప్" పెట్టుబడిదారీ వ్యవస్థలతో అతలాకుతలం అవుతున్న తీరు పినపాక మండలంలో చర్చాంశనీయమవుతుంది. చిన్న సన్న కారు,ఆదివాసీ రైతులను చక్రవడ్డీలతో ఆర్థికంగా అడ్డగోలుగా దోచుకుంటున్న వైనం ఈ ప్రాంతంలో నిశ్శబ్దంగా రాజ్యమేలుతోంది.

2వ పేజీలో...

నాడు నేడు అమాయకుల ఆర్థిక అవసరాలే వరప్రసాదంగా దందా





- లక్కీప్రసాదం...
- "కన్నింగ్ గ్రూప్" కి పునాదులు నాటి సహకారమే
- అంటున్న యువత
- కన్ను పడితే చాలు ప్రభుత్వ భూమైనా కబ్జానే
- తెల్ల కాగితాలపై ఆర్థికంగా ఛిద్రమవుతున్న చిన్న సన్న కారు, ఆదివాసీ రైతుల బతుకులు
- పంట అంతా కన్నింగ్ కే అమ్మిన అప్పు తీరట్లేదని గోస పడుతున్న రైతులెందరో

# నేడే తెప్పోత్సవం

- -రేపు ఉత్తరద్వార దర్శనం
- -సర్వం సిద్ధం
- -సర్వాంగ సుందరంగా అలంకరించిన హంస వాహనం
- -తెప్పోత్సవంలో ప్రధాన ఆకర్షణగా బాణసంచా
- -ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా 1300ల మంది పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు
- -ప్రపంచ స్థాయిలో గుర్తించే విధంగా ఉత్తరద్వారదర్శనం నిర్వహణ
- -హాజరుకానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు
- -ఎప్పటికప్పుడు ఏర్పాట్లను సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

8వ పేజీలో...



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో ప్రథమ ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో శ్రీస్వామి వారు సీతా,లక్ష్మణ సమేతుడై గౌతమీ నదిలో ప్రత్యేకంగా అలంకరించిన తెప్ప(హంసవాహనం)పై ఆశీనులు అయ్యి సూర్యస్తమం వేళ భక్తుల జన సందోహం నడుమ మూడు సార్లు విహరించనున్నారు.

# ఎక్కడిదొంగలక్కడే గప్‌చుప్

అశ్వారావుపేట-ప్రభాతవార్త : అశ్వారావుపేట ఎంపిడిఓ కార్యాలయంలో మటుమాయమైన కుట్టు మిషన్ల కథ ఇంకా కంచికి చేరలేదు. ఎవడు పట్టుకుపోయాడో కనీసం ఆచూకీ కూడా చిక్కలేదు. ఇరవై రోజుల క్రితం ఇప్పుడున్న సిబ్బంది ఏవో సామాన్లను ఓగదినుంచి మరోగదికి మారుస్తున్న వేళ.,విషయాన్ని పసిగట్టి ఖంగు తిన్నారు. ఒకటా రెండా 21 శాల్తీలు వాటి మోటార్లతో పాటు దోపిడీకి గురయ్యాయి. పాపం వీళ్ళకి ఏం చేయాలో పాలుపోలేదు. ఎందుకంటే బాధ్యత వీళ్ళమీద పడుతుంది కదా. దీంతో కొందరు మాజీలను ప్రశ్నిస్తే ఇందులో ఓ పెద్దమనిషి తలతిక్క సమాధానం చెప్పారట. "ఎవడు పట్టుకుపోయాడో నాకెలా తెలుస్తుందన్నారట" ఇది ఎంత బాధ్యతారాహిత్యం. విషయం ఇప్పుడు పోలీస్‌దాకా చేరింది.

16వ పేజీలో...

- కుట్టుమిషన్లకు కాళ్ళెలా వచ్చాయి
- కార్యాలయానికి కన్నం వేసిందెవరు
- ఇంటి దొంగలు పోలీస్‌కి చిక్కేనా
- అందరూ శ్రీవైష్ణవులే.. మరి బుట్టలో రొయ్యలేవి ?

# మోగిన ఐటిసి ఎన్నికల నగారా

31న ఎన్నికల నిర్వహణ

బూర్గంపహాడ్ ,జనవరి 8, ప్రభాతవార్త

సారపాకలోని ఐటిసి కర్మకారంలో గుర్తింపు సంఘం ఎన్నికల నగారా మోగింది ఎన్నికల



2లో...

ఈనెల 31న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరించారు ఖమ్మంలోని డిసిఎల్ కార్యాలయంలో బుధవారం ఐటిసి ట్రేడ్ యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఈ నెల 31న

# తెల్ల కాగితంపై తెల్లారుతున్న బతుకులు

(మొదటి పేజీ తరువాయి..)

మాన్యువల్ గా రుణాలు ఇచ్చే క్రమంలో ఉమ్మడి పినపాక మండలంలో అనేక మంది పేర్లపై అక్రమంగా రుణాలు తీసుకొని రుణమాఫీతో కొల్లగొట్టిన కోట్ల రూపాయలు వెనకేసుకున్నాడనే అనేక ఆరోపణల పుకార్లు నేటికీ మండలంలో అనేక గ్రామాలల్లో చక్కర్లు కొడుతూనే ఉన్నాయి.తెల్ల కాగితాలపై చిక్కుల లెక్కల్లో చిన్న సన్నకారు గిరిజన రైతుల అనేకం...జానంపేట మొదలు సుందరయ్య నగర్, ముకుందాపురం, దుబ్బ గుంపు,అమరారం,అదవి రామారం, కిష్టాపురం,కొత్తూరు, పాండురంగాపురం, ముద్దులగూడెం, సామర్లకోట, దుగినేపల్లి పరిసరాల్లోని రైతులుకి కొద్ది సంవత్సరాలుగా వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు అందజేస్తూ పంట పడిన తర్వాత వారి నుండి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారారనే ఆరోపణలు అనేకం వినబడుతున్నాయి.ఒక్కొక్క రైతును పలకరిస్తుంటే వారు చెప్పే చిక్కుల లెక్కలు వింటే ఒళ్ళు జలదరిస్తుంది.కొద్ది సంవత్సరాలుగా చిన్న సన్నకారు, అమాయక ఆదివాసీ,గిరిజనులు "కన్నింగ్ గ్రూప్" వద్ద కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందుల కొనుగోలుకు సంబంధించి ఎవరికీ సరైన రసీదులు ఇవ్వకపోవడం గమనార్హం. ఈ కోణంలో తెల్ల కాగితాల పై తెల్లారుతున్న అమాయకుల బతుకులు ఎన్నో ఉన్నాయి.అనేక మంది చిన్న సన్నకారు,ఆదివాసీ, గిరిజన రైతులు ఎండనకా వాననకా కష్టపడి, చెమటోడ్చి పండించిన పంటలను వీరికి దారాదత్తం చేసిన ఇంకా అప్పు మిగిలి ఉందని వాపోతున్నారు. ఓ గిరిజన రైతు గడచిన పది సంవత్సరాలుగా పండించిన పంటను అంతా కూడా వారికి అమ్ముతున్న, నేటికి సుమారు 50 వేల రూపాయలు బాకీ ఇంకా ఉందని అంటున్నారని వాపోతున్నారు. పెట్టుబడి కోసం ఆ గడపలు తొక్కిన ప్రతి ఒక్క చిన్నకారు,సన్నకారు, ఆదివాసీ రైతులుకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలన్నీ లోపభూయిష్టంగానే ఉంటాయని వినికిడి.ఆదివాసీలు గిరిజనులు కొనుగోలు చేసిన పురుగుమందులు,ఎరువులకి ఆ సంస్థకు సంబంధించిన రసీదులు ఇవ్వరు.చిన్న పుస్తకం పై రాస్తారని సమాచారం.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కౌలు రైతు పేరుతో తన కుటుంబ సభ్యుల పేర్లపై వేల క్వింటాళ్ల వరి ధాన్యం అక్రమంగా అమ్ముకుని కోట్ల రూపాయలు తన కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించావడన్నది నగ్నసత్యం.ఈ పల్లెలలో చైతన్యం కలిగిన యువత నాడు అక్షరం ముక్క రాని అమాయకులైన తమ తల్లిదండ్రులు "సహకారం"తోనే "కన్నింగ్ గ్రూప్" కి పునాదులు పడ్డాయని,నేడు కూడా తమ తల్లిదండ్రుల వ్యవసాయ రెక్కల కష్టం అంతా వారే దోచుకుంటూ తమ ఆర్థిక అభివృద్ధికి అడ్డుగోడగా నిలుస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.ఎల్ టీ ఆర్ చట్టానికి విరుద్ధంగా ఆ భూమి ఎలా వచ్చింది..?గిరిజనేతరుడైన ఈ కన్నింగ్ గ్రూప్ వారికి మంగపేట మండలం అకినేపల్లి మల్లారంలో ప్రభుత్వ భూములను చెరబట్టారు.అవినీతి అధికారుల అండతో అక్రమ పట్టాలు చేపించు కోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడు. 1/70 చట్ట విరుద్ధంగా పదుల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని భూ బకాసురుడి అవతారమెత్తాడు.అక్రమ ధనార్జనే ధ్యేయంగా సన్న చిన్న ,గిరిజన రైతుల బ్రతుకులను దోచ కుంటున్నాడు. ఏజెన్సీ ప్రాంతం లో ఎల్ టి ఆర్ చట్టానికి వ్యతిరేఖంగా వడ్డీ వ్యాపారం చేసి అన్నదాతల నడ్డి విరగొడుతున్న సదరు గిరిజనేతరుడు ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేసి దర్జాగా వ్యాపారం చేస్తున్నాడు.అక్రమాలకు అధికారులు అడ్డుకట్ట వేయకపోతే అన్నదాతలకు మరింత అన్యాయం జరుగుతుందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

కొత్తగూడెం, జనవరి 8 – ప్రభాతవార్త:

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్‌లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూము ల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్ని టిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయో జనం కలిగించే పంటల సాగును ప్రోత్స హించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజ న శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది … భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టీజీ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని… దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# మోగిన ఐటిసి ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం 6:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు అదే రోజు సాయంత్రం ఫలితాలను విడుదల చేస్తామని ప్రకటించారు ఐటిసి కర్మాగారంలో ప్రస్తుతం 1953 మంది పెర్మనెంట్ కార్మికులు ఉన్నారు పోటీల్లో ఉన్న ఐదు గుర్తింపు సంఘం యూనియన్లకు సంబంధించి గుర్తులను ఎన్నికల అధికారులు ఖరారు చేశారు ఎన్నికల తేదీ వెలువడడంతో ఐటిసి పారిశ్రామిక ప్రాంతం తో పాటు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికుల గ్రామాలలో ఎన్నికల వేడి రాజుకుంది గుర్తింపు సంఘం ట్రేడ్ యూనియన్లు ఎవరికి వారే గెలుపు ధీమాతో గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టారు క్యాంపు రాజకీయాలు ఇప్పటికే ప్రారంభించారు కాగా ఎన్నికలకు ఇంకా 20 రోజులే సమయం ఉండడంతో ప్రచారం తారస్థాయికి చేరుకుంది న్యూట్రల్ గా ఉన్న ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ట్రేడ్ యూనియన్ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు

## బిజెపి విధానాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య

మహబూబాద్ టౌన్,,జనవరి8,ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. బుధవారం ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐకమత్యంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలను విడగొట్టేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. కార్పోరేట్లకు లక్షల ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతుందన్నారు. ఇప్పుడు దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నం చేయడం రాష్ట్ర ప్రభుత్వాల ఉనికిని, ప్రత్యేక అధికారాలను పోగొట్టడానికి తప్ప నిజంగా దేశానికి ఉపయోగం లేదన్నారు. అదాని సోలార్ విద్యుత్ కొనుగోలు విషయంలో సుమారు 2500కోట్లు లంచాలు ఇచ్చారని అమెరికాలో కేసు నమోదు అయిందని ఆ కేసు నుండి అతన్ని రక్షించాలని బిజెపి చేస్తున్న ప్రయత్నం సిగ్గుచేటన్నారు. అదానిపై చర్చను పార్లమెంట్‌లో జరుగకుండా అంబేద్కర్‌ను అవమానించారని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న, సూర్జపు సోమయ్య, అలువాల వీరయ్య, శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించాలి

### -మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయిచరణ్

మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త:


ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్లు ఎం.సాయిచరణ్, వెంకటరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక వర్స్‌టైల్ స్కూల్లో పిల్లలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించడం, జీబ్రాక్రాసింగ్‌లను వినియోగించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్క వాహనదారు సీటుబెల్ట్, హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. శీతా కాలం, వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 15నుండి ఫిబ్రవరి 14వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

మరిపెడ,జనవరి8,ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించి అంకితభావంతో పనిచేయాలని మరిపెడ మండల పంచాయతీ అధికారి ధరావత్ సోమ్లానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని ఎవరు కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## హెచ్ఎం రాఘవరావు పదవి విరమ ణ



సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం గంగారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన గుర్రాల రాఘవరావు బుధవారం పదవి విరమణ చేశారు. పాఠశాల హెచ్ఎం రాఘవరావు పదవి విరమణ సన్మాన సభ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో రాఘవరావు నిబద్ధతతో విధులు నిర్వహించి మంచి ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నాడని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన రాఘవరావు దమ్మపేట అశ్వరావుపేట మండలాలతో పాటు చివరగా సత్తుపల్లి మండలాల్లో వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో పని చేసి తనకంటూ ఓ ప్రత్యేకతను సాటుకున్నారని ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ చల్లగుండ్ల నరసింహారావు లు అన్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో హెచ్ఎం రాఘవరావు దంపతు లను పలువురు ప్రముఖులు స్థానికులు ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావు గంగారం హై స్కూల్ హెడ్మాస్టర్ జయరాజు పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## ఉద్యమాలతోనే ఎర్రజెండాకు పూర్వవైభవం తీసుకురావాలి




ఎర్రుపాలెం, జనవరి 8, ప్రభాతవార్త:

నిర్భయంగా నిజాలను పలికే కమ్యూనిస్టులకు కష్టాలు తప్పవని, ఉద్యమాలతోనే ఎర్రజెండాకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సీపీఎం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెంలోని రామిశెట్టి పుల్లయ్య భవనంలో బుధవారం నల్లమోతు హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సీపీఎం ముఖ్యకార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులకు, ఎర్రజెండాలకు బడా పారిశ్రామికవేత్తలు వ్యతిరేకంగా పనిచేస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నాయని విమర్శించారు. నాయకులు పార్టీలు మారటం, అధికారాలు మారటం తప్ప పరిపాలనలో ఎటువంటి మార్పులు ఉండవని ఆరోపించారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు. డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మండలంలో రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొంతమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారని, ప్రతిపక్ష పాత్రను సీపీఎం పార్టీ పోషించాలని మండలంలో ఒక బలమైన పార్టీగా ఆవిర్భవించేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. త్వరలో జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ అత్యధిక స్థానాలను గెలిచేందుకు ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్, బండి పద్మ, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, సగ్గుర్తి సంజీవరావు, అంగోతు వెంకటేశ్వర్లు, నల్లమోతు హన్మంతరావు, షేక్.లాలా, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్.నాగూల్‌మీరా, పెసరమల్లి ఈమెలమ్మ, కూడెల్లి నాగేశ్వరరావు, గౌర్రాజు రాములు, చిత్తారు కిషోర్, నారాయణరెడ్డి, రాజారావు, అమరయ్య, ప్రతాప్‌రెడ్డి, కన్నెబోయిన శ్రీను, రాజు, మందడపు ప్రభాకర్, గోధుమ వెంకేశ్వరరావు పాల్గొన్నారు.

## బ్లేడుతో చేయి కోసుకుని పరుగులు పెట్టిన మతిస్థిమితం లేని యువకుడు

నేలకొండపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:



మతిస్థిమితం లేని ఒక యువకుడు బ్లేడుతో చేయి కోసుకుని హల్ చల్ చేసిన సంఘటన బుధవారం మంగపురంతండాగ్రామంలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మంగపురంతండా గ్రామంకు చెందిన జి.నాగేశ్వరరావు (20) అనే యువకుడు మతిస్థిమితం లేకపోవడంతో బుధవారం తన చేతిని తానే బ్లేడుతో కోసుకుని గ్రామంలో పరుగులు తీసాడని వారు చెప్పారు. గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల కు వెళ్ళి రక్తం కారుతున్న చేతులతో గంటను కొట్టి అరుపులు కేకలతో వింతగా ప్రవర్తించడతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందారు. గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో సదరు యువకుడిని గట్టిగ పట్టుకుని 108 అంబులెన్సు వాహనం లో వైద్యం కోసం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## సీఎం కప్ గోల్డ్ మెడల్ విజేత నందిగామ జీవన్



నేలకొండపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ పోటీలలో పారా బ్యాట్మెంటైన్ విభాగంలో చెరువుమాదారం గ్రామానికి చెందిన నందిగామ జీవన్ విజేత గా గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ మేరకు సీఎం కప్ పోటీల నిర్వాహకుల చేతుల మీదుగా మెమొంటోతో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నాడు. గత నాలుగో తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ బ్యాట్మెంటన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల పలువురు నందిగామ జీవన్ ను అభినందించారు. ఆంధ్రప్రప్రదేశ్ రాష్ట్రం లోని జగ్గయ్యపేటలో గత కొన్ని ఏళ్లుగా తన గురువు కీసర గోపి వద్ద శిక్షణ తీసుకోవడం వల్లే తాను సీఎం కప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు క్రీడాకారుడు నందిగామ జీవన్ తెలిపాడు. భవిష్యత్తులో చదువుతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో జరిగే పోటీలలో కూడా సరైన శిక్షణ తీసుకొని మరిన్ని విజయాలు సాధించేలా కృషి చేస్తానని చెప్పారు. తద్వారా తమ సొంత గ్రామం చెరువుమాదారంతో పాటు నేలకొండపల్లి మండలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తానన్నారు.


## బిదోరి వెంటనే క్షమాపణలు చెప్పాలి

ఎర్రుపాలెం, జనవరి 8, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదోరి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం, స్త్రీలను అవమానించడం బీజేపీ నాయకులు ఆనవాయితీగా పెట్టుకున్నారని, భారతదేశ స్త్రీలు దేవతామూర్తులతో సమానమని అటువంటి వారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంకగాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతానని బీజేపీ నేత వ్యాఖ్యానించటం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రమేష్ బిదోరిని వెంటనే సస్పెండ్ చేసి యావత్ మహిళాలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, షేక్.జానీబాషా, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణ్‌రావు, షేక్.ఇస్మాయిల్, దేవరకొండ రాజీవ్‌గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య, గూడేటి బాబూరావు, పసుపులేటి వెంకటనారాయణ, మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి, నాగిరెడ్డి జనార్ధన్, బొబ్బిళ్లపాటి బాబూరావు, నాగిరెడ్డి శ్రీను, మందా కాంతారావు, పార్శపు ప్రసాద్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవా కార్యక్రమంలో కామేపల్లి యువకులు



కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవా కార్యక్రమంలో కామేపల్లి, కారేపల్లి మండలాలకు చెందిన యువకులు ఉత్సాహంతో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. టీం లీడర్ కుసుమ నాగరాజు ఆధ్వర్యంలో 10మంది యువకులు వారం రోజుల పాటు తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్న వయస్సులో వారిలో భక్తి భావం నెలకొనడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రాము, నల్లమోతు రంగారావు, కిరణ్ నాయక్, సతీష్ కుమార్, పోట్లకాయల హుస్సేన్ (బాలాజీ), కుసుమ శ్రీనివాస్, శ్రావణ్, లక్ష్మా, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్ళ సర్వే కార్యక్రమం కామేపల్లి మండలంలో కొనసాగుతుంది. ప్రజాపాలనలో ఇళ్ళ కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచి పంచాయితీ కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నారు. రుక్కితండా పంచాయితీలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేని ఎంపీడీవో జి.రవీందర్ బుధవారం పరిశీలించారు. సర్వే సిబ్బంది, అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. వీలైనంత త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి ఎండి ఫజల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే కోరం, మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:



రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ఖమ్మం జిల్లాలోని యాదవుల సమస్యలను మంత్రికి వివరించగా సానుకూలంగా పొంగులేటి స్పందించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్న యాదవుల సమస్యలను ఇప్పటికే గుర్తించామని, తప్ప కుండా త్వరలో అందరికీన్యాయం చేకూర్చే విధానం ప్రకటిస్తామని హామీ ఇచ్చారని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, గుగులోత్ చింటూ, మూల మధుకర్‌రెడ్డి, చేపల శ్రీను, కంబాల ముసలయ్య, రాసాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:

ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ వెలిగేటి చంద్రమోహన్, కార్యదర్శి గుడిమల్ల సూర్యప్రకాష్, సభ్యులు కే.దాసు, నర్సయ్య, జి.నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటేష్‌లు, ఉపేందర్‌రెడ్డి, టి.రాఘవయ్యలు వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి 70మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.




# కృష్ణావతారంలో మురిపించిన రామయ్య

## -మైమరిపించిన సాంస్కృతిక కార్యక్రమాలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల్లోని 9వ అవతారమైన శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చి మురిపించారు. శ్రీకృష్ణావతారంలో ఉన్న రామయ్యను దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసారు. చిన్నారులైన మగపిల్లలు కృష్ణయ్యగా, ఆడపిల్లలు గోపికలుగా వేసిన వేషధారణ ఆకట్టుకున్నాయి. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలన నిర్వహించి వేదపండితులు వేదవిన్నపాలను సమర్పించారు. అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు కృష్ణావతార విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ … దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించి దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి భోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు. అదేవిధంగా సాయంత్రం మిథిలా స్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# కృష్ణావతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీసీతారామచంద్రస్వామి వారు కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించి దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి భోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కృష్ణావతారంలో ఉన్న స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై గల సింహాసనంపై కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను, కోలాటాలు, వేద మంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహిఒచారు. ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సర్వం సిద్ధం

## -పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలానికి తరలిరావాలి

## -9 నుండి 11వ తేదీ వరకు రివర్ ఫెస్టివల్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు

## -భద్రాచలానికి విచ్చేసే భక్తులకు దైవ దర్శనం తో పాటు కనువిందు చేసే పర్యాటకం

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా 9వ తేదీ మరియు 10వ తేదీ లో జరగబోవు తెప్పోత్సవం , ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఉత్తర ద్వారం వద్ద సెక్టార్ అధికారులకు తెప్పోత్సవం మరియు ద్వార దర్శనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ 10వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు అన్ని సెక్టార్ల అధికారులు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో ముక్కోటి ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం వద్ద భక్తులను నియంత్రించేందుకు సెక్టార్లుగా విభజించడం జరిగిందని తెలిపారు. పదవ తారీకు ఉదయం ఐదు గంటలకు స్వామివారి ఉత్తర ద్వార ద్వార ఉంటుందన్నారు. భద్రాచలం విచ్చేసే భక్తులు భద్రాచల రాముని దర్శించడంతోపాటు మంచి అనుభూతిని కలిగేలా ఏరు పండగను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఏరు అనగా కోయ మరియు తెలుగు భాషలలో నది అని అర్థం వస్తుందని గోదావరి, తాళి పేరు మరియు కిన్నెరసాని పరివాహక ప్రాంతాల్లో సాంప్రదాయాలు కలిసిన ప్రత్యేకమైన సంస్కృతి మన జిల్లాలో ఉందని ఆయన అన్నారు. గిరిజన సాంస్కృతి మరియు స్థానిక సాంప్రదాయాలు మరియు ఉత్పత్తులను అందరికీ తెలియపరచడమే ఏరు పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా గోదావరి ఘాటు వద్ద 9వ తారీకు నుండి 11వ తారీకు వరకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, గిరిజన కళాకారులు, స్థానిక మరియు గిరిజన నృత్య ప్రదర్శనలు అందరూ వీక్షించేలా గోదావరి ఘాట్ వద్ద స్టేజిను రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా కరకట్ట వద్ద 50 స్టాళ్లను ఏర్పాటు చేసి ఆర్గానిక్ నెయ్యి అటవీ ఉత్పత్తులు గిరిజన ఉత్పత్తులు విక్రయించడం జరుగుతుందన్నారు. గోదావరి ఘాట్ వద్ద బోటింగ్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని సామాన్యుల సైతం గోదావరిలో బోటింగ్ అనుభూతిని పొందేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోదావరి నది ఒడ్డు పైన ఏర్పాటుచేసిన గుడారాలలో రాత్రి బస పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. ఐటీడీఏ గిరిజన మ్యూజియం ఏర్పాటుకు ఐటీడీఏ పిఓ ఎంతగానో కృషి చేశారన్నారు. భద్రాచలం కి వచ్చిన భక్తులు మరియు పర్యాటకులు రాత్రి బస చేసి మరుసటి రోజు మ్యూజియం, బోజ్జికుప్ప బెండలంపాడు ట్రాకింగ్ చేసేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి దీవులను చూడాలనుకున్న వారు మన కిన్నెరసాని లో పర్యటించాల్సిందిగా కోరారు. ఈ ఏర్పాట్లు అన్నింటిని మహిళా సమాఖ్య ద్వారా సభ్యులు ఏర్పాటు చేయడం జరిగిందని నీ ద్వారా మహిళా సమాఖ్య అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం ఈ రివర్ ఫెస్టివల్ లో పరిమిత సంఖ్యలో అనుమతిస్తున్నామని, మార్చ్ వరకు ఈ రివర్ ఫెస్టివల్ ను కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉత్తర ద్వారదర్శనానికి విచ్చేసే భక్తులు ద్వార దర్శనం అనంతరం భారీ కెట్లు దాటవద్దని ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు పర్ణశాల ముస్తాబు

## -నేడు స్వామి వారి తెప్పోత్సవం

## -తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ముస్తాబైంది. భద్రాచలం



శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాలయానికి నూతన రంగులు అద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం పర్ణశాల గోదావరి నదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారు విహరించేలా తెప్పోత్సవం నిర్వహించేందుకు హంసవాహనాన్ని తయారు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. దేవాలయం నుంచి హంసవాహనం వరకు స్వామి వారిని తోడ్కోని



వెళ్ళే రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. హంస గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా హంస వాహనం తయారు చేసి గోదావరి నదిలో ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు ముమ్మర పరిచారు. పర్ణశాల వద్ద పుష్కరఘాట్‌లను పరిశుభ్ర పరిచారు. భక్తులకు త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పనులను పూర్తి చేశారు. ఇదిలా ఉండగా … శుక్రవారం తెల్లవారున జరిగే స్వామి వారి ఉత్తరద్వార దర్శనానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులందరూ ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించేందుకు వీలుగా మునుపెన్నడూ లేని విధంగా ఏర్పాట్లు చేశారు.





అలాగే ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామి వారు అమ్మవారు, లక్ష్మణస్వామిని తిరువీధి సేవ నిర్వహించేందుకు గరుఢ, గజ, హనుమాన్ వాహనాలను సిద్ధ పరిచారు. పర్ణశాల గ్రామం అంతా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

**-లడ్డూ ప్రసాదాలు సిద్ధం**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పర్ణశాల దేవాలయానికి వచ్చే భక్తులకు స్వామి వారి లడ్డూ ప్రసాదాలను విక్రయించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు దేవాలయ ఇంచార్జ్ అనిల్ తెలిపారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం రూ.25లుగా కాగా, పులిహోర ప్రసాదం రూ.20లుగా నిర్ణయించారు. సీతమ్మవారి నారచీరల ప్రదేశం వద్ద చుట్టూ కంచెను ఏర్పాటు చేసి భక్తులు తొక్కిసలాట జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీవో రామకృష్ణ, సీఐ అశోక్‌బాబులు పర్ణశాలలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో తాత్కాలిక వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు.

# ఉద్యోగులు విధిగా శిరస్త్రాణం ధరించాలి

**- సెంట్రల్ వర్క్‌షాప్‌లో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు**

**- అవగాహన కల్పించిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్**



కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:
సింగరేణి ఉద్యోగులు విధులకు హాజరయ్యే సమయంలో ద్విచక్రవాహనాలపై విదిగా శిరస్త్రాణం ధరించాలని కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్ అన్నారు. సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులకు రోడ్డు భద్రత నియమాలు, జాగ్రత్తలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పుడున్న పరిస్థితులలో వాహనాలు అధికంగా పెరగడంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల వలన ప్రయాణికుల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. మీరు వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు సంయమనం పాటించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, నిర్ధేశిత వేగాన్ని మించి మీ వాహనాలను నడపవద్దన్నారు. ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని, ట్రాఫిక్స్ సిగ్నల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయతోపాటు, సింగరేణి అధికారులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అధికారులందరూ సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయండి జెడ్పి సీఈవో

చంద్రుగొండ ప్రభాతవార్త



పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటూ అభివృద్ధికి కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ సీఈవో నాగలక్ష్మి స్థానిక అధికారులకు సూచించారు. బుధవారం చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం అవుతున్నాయా లేదా, అయితే ఫలితాలు ఏ విధంగా ఉన్నాయి అనే అంశంపై చర్చించడం జరిగిందన్నారు. దీంతోపాటు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పనితీరుతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. మండలంలో పథకాల అమలు ఉద్యోగుల పనితీరు అభినందనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, ఎంపీడీవో బయ్యారపు అశోక్ తో పాటు కార్యాలయం అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతో న్యాయ సేవలందించే కర్తవ్య బాధ్యత..



కొత్తగూడెం లీగల్, జనవరి8 8 (ప్రభాతవార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఏర్పడి జాయిన్ అయిన పారా లీగల్ వాలంటరీస్ కు నేషనల్ లీడల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ప్రారంభించారు. పారా లీగల్ వలంటరీలు న్యాయ సేవలలో ఒక ముఖ్యమైన భాగస్వామ్యం వహిస్తూ, సామాజిక బాధ్యతను స్వీకరించి నిరక్షరాస్యులు, నిరుపేదలకు న్యాయసేవలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. న్యాయానికి దూరమైన గ్రామీణులు, పట్టణ ప్రజానీకం న్యాయంపై చైతన్యాన్ని పొందేలా చైతన్య సదస్సులు నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ఈ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటరీలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీని సత్యనారాయణ, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. పురుషోత్తమరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్ రావు, లీగల్ కౌన్సిలర్లు నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, సిడిపిఓ హరి కుమారి, న్యాయవాదులు మారపాక రమేష్ పాల్గొన్నారు.

## స్టీఫెన్ హాకింగ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి



కొత్తగూడెం టౌన్, జనవరి 8 - ప్రభాతవార్త:
యువత ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని, దివ్యాంగులలో అత్యంత మేధావిగా పేరుగాంచిన స్టీఫెన్ హాకింగ్ జయంతిని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని సంఘ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ... నాడీ మండలానికి సంబంధించిన జబ్బు వల్ల క్రమక్రమంగా శరీర భాగాలు చచ్చుబడి చక్రాల కుర్చీకే పరితమైన, తన మెదడును ఉపయోగించి కృష్ణబిలివాలపై పరిశోధన చేసి కొత్త కొత్త విషయాలు కనుగొన్న స్టీఫెన్ హాకింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రవీణ్, జగ్గు దాస్, నయీమ్, చాంద్ పాషా, రమేష్, సతీష్, కరుణాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో మోసం

జూలూరుపాడు, జనవరి 8 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో మోసం రైతుబంధు రూ.15 వేలు అని రూ.12 వేలకు తగ్గింపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది. తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతుబంధు ఎకరాకు రూ.15 ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతుబంధు ఇవ్వలేదని, రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15 వేలు ఇయ్యలేమని, రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు. రైతుబందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## కొత్వాలను కలిసిన చీకటి కార్తీక్

పాల్వంచ టౌన్, జనవరి 8 - ప్రభాతవార్త:
ఇటీవల యూత్ కాంగ్రెస్ కు జరిగిన ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా విజయం సాధించిన చీకటి కార్తీక్ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కొత్వాల స్వగృహానికి వెళ్లిన కార్తీక్ శాలువా తో సత్కరించారు. కార్తీక్‌ను అభినందించిన కొత్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి తన గృహానికి వచ్చి, తనను కలిసిన కార్తీక్‌ను కొత్వాల అభినందించారు. ఆయనతో ఎన్నికైన నాయకులకు కొత్వాల శుభాకాంక్షలు తెలిపారు. ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, విజయం కోసం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్, జక్కుల రాము, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొత్తగూడెం ఏరియా జిఎం



కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర సింగరేణి క్యాలెండర్‌ను జీఎం షాలేం రాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఈ సంవత్సరం ప్రతి ఒకరికి మంచి జరగాలని మరి ముఖ్యంగా ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి అందిస్తూ రక్షణతో కూడిన బొగ్గ ఉత్పత్తి చేస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో మన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, అలాగే ఉద్యోగులందరూ సమిష్టి కృషితో సింగరేణి లాభాల బాటలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జివి. కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే.హనాసమలత, డిజిఎం (ఐఈ) ఎన్. యోహన్, డిజిఎం(పర్సనల్) బి. శివ కేశవరావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, సర్వే ఆఫీసర్ మధుసూదన్ రావు, ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప భక్తబృందం



కొత్తగూడెం టౌన్, జనవరి 8 - ప్రభాతవార్త:
మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలోని పంజాబ్‌గడ్డకు చెందిన అయ్యప్ప భక్తులు బుధవారం రామవరంలోని లక్ష్మీగణపతి ఆలయంలో గురు స్వామి దీపక్ కృష్ణ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్నారు. అక్కడి నుండి పంజాబ్ గడ్డ రామాలయం, 14నెంబర్ రామాలయం మీదుగా శబరిమల బయలు దేరారు. అయ్యప్ప స్వాములకు దారి పొడవునా భక్తులు నీరాజనం పట్టారు. ఈ కార్యక్రమంలో పాటి మోహన్, అయ్యప్ప స్వాములు కొయ్యడ వెంకన్న, పూర్ణ, నరేందర్, మరో 20 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఎస్పీని ఆహ్వానిస్తున్న నాయకులు

కొత్తగూడెం టౌన్, జనవరి 8 - ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాట్మెంటన్ పోటీలు ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీల్లో కొత్తగూడెంలో జరగబోతున్నాయి. కావున భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని క్రీడా సంఘాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పీ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సావిత్రిలు మర్యాదపూరితంగా కలవడం జరిగింది.

## జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా దొబ్బల సౌజన్య..

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా దొబ్బల సౌజన్య రెండవసారి నియమితులయ్యారు. ఆమె మహిళా కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా 2001లో మొదటిసారి నియమింపబడగా మళ్లీ తిరిగి ఇప్పుడు రెండవసారి కూడా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా సౌజన్య ను నియమిస్తూ రాష్ట్ర అధినాయకత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కొనిజర్ల మండలానికి చెందిన దుబ్బల సౌజన్య మహిళా కాంగ్రెస్ నాయకురాలుగా చురుకైన పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని పార్టీ కార్యక్రమాలను ఆమె నిర్వహిస్తూ వస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమె పార్టీ గెలుపు కోసం తన వంతుగా కృషి చేశారు. ఆమె పనితీరును బట్టి కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానం రెండవసారి కూడా ఆమెకు అవకాశం కల్పించింది. రెండవసారి మహిళ అధ్యక్షురాలు ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ తో సహా జిల్లా అనుబంధ సంఘాల నాయకులు జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు రెండవ సారి అవకాశం కల్పించిన రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు , రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంగా పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు.

## జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ సత్వర న్యాయం,,

### డిజిటల్ అరెస్టు మోసాల పట్ల జాగ్రత్త వహించాలి,,

### సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్ వి ఫణిందర్,,

క్రైమ్ ఖమ్మం జనవరి 8 ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోనిసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ సైబర్ నేరస్తులు ఒత్తిడి చేస్తారని వివరించారు చట్టాన్ని అమలు చేసేవారు ఎప్పుడు డబ్బు డిమాండ్ చేయాలని ఫోన్ కాల్స్ వాట్సప్లో అరెస్టు వారెంట్లో జారీ చేయాలి తెలిపారు ఇలాంటి సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రధానంగా గుర్తు తెలియనివ్యక్తులు నుండి వచ్చే సమాచారం పట్ల జాగ్రత్త వహించాలని కోరారు వ్యక్తిగత ఆర్థిక సమాచారం కోసం అడిగే వ్యక్తులకు సందేశాలు నమ్మవద్దని సూచనలు చేశారు ఆ సమయంలో ఎవరినైనా సంప్రదించిన యెడల వెంటనే సమాచారాన్ని పంచుకోవద్దని డబ్బులు చెల్లించవద్దని పేర్కొన్నారు జాతీయ సైబర్ క్రైమ్ ఫోటోలు లేదా డయల్ 19 30 నెంబర్ కు ఫిర్యాదు చేస్తే ఏదైనా స్కాం జరిగినట్లయితే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై జి రంజిత్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రూ 1.89 కోట్ల గంజాయి ధ్వంసం,,

క్రైమ్ ఖమ్మం జనవరి 8 ప్రభాతవార్త:

జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టుబడి నిల్వ ఉన్న గంజాయిని బుధవారం కాల్చి ధ్వంసం చేశారు జిల్లాలోని మూడు ఎక్సైజ్ పోలీస్స్టేషన్లో 71 కేసుల్లో పట్టుబడిన 757 కేజీల గంజాయిని బూడిద చేశారు కాల్చివేసిన గంజాయి విలువసుమారు రూ 1,89 కోట్లు అంచనా ఉంటుందని తెలిపారు ఖమ్మం వైరా కారేపల్లిఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్లునాగేందర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి తో పాటు అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించాలి

మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబందనలు తప్పకుండా పాటించాలని మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్లు ఎం.సాయిచరణ్, వెంకటరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక వర్సటైల్ స్కూల్లో పిల్లలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ను అనుసరించడం, జీబ్రాక్రాసింగ్లను వినియోగించాలన్నారు.

## సమాజానికి ఉపాధ్యాయు లే మార్గనిర్దేశకులు...

కొత్తగూడెం, జనవరి 8:

సమాజానికి ఉపాధ్యాయు లే మార్గనిర్దేశకులని కొత్త గూడెం నియోజకవర్గం ఎం.ఎల్.ఏ. కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎం.ఎల్.ఏ కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ... నేటి బాలురే రేపటి నవభారత జాతి నిర్మాతలు వీరిని తయారుచేయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులుగా ఉంటారనీ, సమసమాజా స్థాపనకు వారి కృషి అమోఘం అన్నారు. తాము పొందిన విజ్ఞానం ను ముందు తరాలకు అందిస్తారని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు సముచిత గౌరవం మరియు స్థానం ఇచ్చినప్పుడే ఆ సమాజం సుఖ సంతోషాలతో వర్ధిల్లు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబిర్ పాష, జిల్లా అధ్యక్షులు బట్టు చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. లాల్ మహమ్మద్, జిల్లా గౌరవ సలహాదారు కె.సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.జ్యోతిరాణి, ఏ.మోహన్, అదనపు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బి.సుబ్బారావు హాజరయ్యారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి

పెనుబల్లి, జనవరి 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామానికి చెందిన సాగబోయిన ఆనంద్ (17) తనకు తల్లిదండ్రులు మోటార్ సైకిల్ కొనివ్వలేదని మనస్థాపం చెంది ఈ నెల 5వ తేదీన పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతుండగా మంగళవారం రాత్రి మృతిచెందినట్లు యువకుడి కుటుంబ సభ్యులు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విధుల్లో చేరిన 168 మంది కానిస్టేబుళ్ళు

లక్ష్మీదేవి పల్లి జనవరి 8 ప్రభాత వా ర్త





తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ లో సెలెక్ట్ అయ్యిన అభ్యర్థులు , ఇటీవల తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని , 168 మంది పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులు బుధవారం 6వ బెటాలియన్ చాతకొండలో రిపోర్టు చేయడం జరిగింది. నూతన కానిస్టేబుల్ అభ్యర్థులకు కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి విధి , విధానాల గురించి తెలియజేసి , విధి నిర్వహణలో నిజాయితీ గా ఉంటూ ఎటువంటి కరెప్షన్ కు తావు లేకుండా , ప్రజా సేవ చేసుకుంటూ విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. నియామకాలు అందించి నూతన కానిస్టేబుల్ అభ్యర్థులకు పోస్టింగ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య , అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు , హెచ్.అబ్దుల్ రషీద్ , ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరు పాల్గొనడం జరిగింది.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. బుధవారం జెడ్పిహెచ్ఎస్ కొత్తపేట స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ సెల్ఫోన్కు వచ్చే లింక్స్ ఎవరు కూడా ఓపెన్ చేయవద్దన్నారు. తెలియని నెంబర్స్ నుండి ఫోన్ వస్తే లిఫ్టచెయెద్దని, పోలీస్ యూనిఫాంతో వీడియోకాల్స్ వస్తే స్పందించొద్దని, విచారణ పేరుతో బెదిరిస్తే ఆందోళన చెందవద్దన్నారు. కంగారుపడి ఎవరు కూడా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు ఇవ్వొద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

పెనుబల్లి, జనవరి 08, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు ఎన్ఎస్పి కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన ఉల్లాస వెంకటేశ్వరరావు (58) అదే గ్రామంలో ఉన్న తన వ్యవసాయ భూమికి వెళ్ళి అక్కడి నుంచి ఎన్ఎస్పి కెనాల్కు బహిర్భూమికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందినట్లు అక్కడే ఉన్న కుటుంబరావు అనే వ్యక్తి గ్రామస్థులకు తెలిపాడు. ఈ మేరకు పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన కంచర్ల



లక్ష్మీదేవిపల్లి, జనవరి 8(ప్రభాతవార్త):

వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను మాజీ జడ్పీ చైర్మన్ చంద్రశేఖర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా రాస్తూ మారుమూల ప్రాంతాల్లోని ప్రజల స్థితిగతులను వారికి కావలసిన మోలిక వసతుల గురించి కథనాల రూపంలో ప్రచురిస్తూ అధికారులకు తెలియజేయడంలో వారధిలా వార్తాపత్రిక నిలుస్తోంద ని అన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి మైనార్టీ కార్యదర్శి గౌస్, మైనార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ జానీ,వార్త జిల్లా రిపోర్టర్ శంకర్, టౌన్ రిపోర్టర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని వైద్యులతో నడుపుతున్న ఆస్పత్రి సీజ్

కొత్తగూడెం, జనవరి 8 (ప్రభాతవార్త):



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశాలు మేరకు ప్రోగ్రాం అఫీసర్ డాక్టర్ మధువరన్, డిప్యూటీ డేమో ఫైజ్ మొహిఉద్దీన్ బుధవారం కొత్తగూడెం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిని సందర్శించి అక్కడి ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం అర్హత లేని వ్యక్తులు వైద్యం చేస్తు డయాగ్నస్టిక్ నడుపడం గుర్తించి అట్టి ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ... ప్రయివేట్ ఆసుపత్రులు కానీ రక్త పరీక్ష, డయాజ్ఞాస్టిక్ కేంద్రాలకు అన్ని అనుమతులు ఉన్నా అర్హతలు లేని వారు వైద్యం చేసినా, పరీక్షలు నిర్వహించినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయివేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం దంతవైద్యంతో సహా ఆయుర్వేదం, ప్రకృతివైద్యం, హోమియోపతి, సిద్ధ మరియు యునాని, ఫీజియో థెరపీ, రక్త పరీక్ష కేంద్రాలు, డయాగ్నస్టిక్ సెంటర్లు అన్ని రకాల అనుమతులు కలిగి ఉండాలని సూచించారు

## ,మున్నేరు వద్ద తనిఖీల్లో పట్టుబడ్డ పేకాట రాయుళ్లు,

క్రైమ్ ఖమ్మం జనవరి 8 ప్రభాతవార్త

నగరంలోని దానవాయిగూడెం సమీపంలో మున్నేరుప్రాంతం వద్ద బుధవారం పోలీసుల తనిఖీల్లో పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు ఖానాపురం హవేలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి కొంతమంది పేకాడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అదుపులోకితీసుకున్నారు మరికొందరు పరారీలో ఉన్నారు రాము వెంకటస్వామి బిక్షం వారి వద్ద నుండి 7030 నగదు 4 ద్విచక్ర వాహనాలు నాలుగు మొబైల్ ఫోన్లో ఒక ఆటోను స్వాధీనం చేసు కొన్నారు పట్టుబడ్డ పై గేమింగ్ యాక్ట్ కింద కేసును నమోదు నమోదు చేసినట్లు తెలిపారు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు టౌన్ ఏసిపి ఎస్ వి రమణ మూర్తి పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### .డ్రైవింగ్ చేసే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

చింతకాని జనవరి 8 ప్రభాత వార్త



ప్రజలు సైబర్ నేరగాళ్ల చేసే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చింతకాని ఎస్ఐ షేక్ నాగుల్ మీరా తెలిపారు. బుధవారం మండల పరిధిలో కోదుమూరు గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు చేసే మోసగాళ్లు సెల్ ఫోన్ ఉన్న వారికి ఒక లింకును పంపిస్తారనీ... మనం తెలుసో తెలియకో లింక్ ని నొక్కిస్తే మన అకౌంట్ లో ఉన్న డబ్బులన్నీ ఆ లింకు పంపించిన వాడు అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ అవుతాయన్నారు అంతేకాకుండా మెసేజ్ లు పంపించి మీ మొబైల్ కి పలానా బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని మీ మొబైల్ కి ఓటిపి వస్తాది ..దాన్ని చెప్పండని కాల్ చేస్తూ ఉంటారనీ అలా కాల్ చేస్తే మేము బ్యాంకుకు వస్తామని తెలపాలి తప్ప వాళ్ళు పంపించిన మెసేజ్ కి ఓటిపి చెప్పొద్దని తెలిపారు. ఈ విధంగా సెల్ ఫోన్ ద్వారా సైబర్ నేరగాళ్లు మన అకౌంట్లో ఉన్న డబ్బులు అన్ని కొట్టేసే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా రోడ్లపై మోటార్ సైకిల్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి డ్రైవింగ్ చేయాలని తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు తల్లిదండ్రులు చిన్నపిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వరాదని అలా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు దుర్గాప్రసాద్ బ్లూ కోటు వెంకటేశ్వర్లు వాహనదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించి అమలు చేయాలి: ..

బోనకల్. ప్రభాతవార్త,,

ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చావా రవి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీరినప్పటికీ, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతులను ప్రారంభించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీని ఇంగ్లీష్ మీడియం లో ప్రారంభించాలన్నారు ఐదు సంవత్సరాలు అంగనవాడి కేంద్రాల్లో ఉండాలని, ఆరో సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం విధించిన నిబంధనల వలన ప్రాథమిక పాఠశాలకు నష్టం జరుగుతుందన్నారు. మూడవ సంవత్సరం నుంచే తమ పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలలకు పంపిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అప్పుడే తల్లిదండ్రులకు నమ్మకం కలుగుతుంది అన్నారు. విద్యారంగంలో ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవటం వలన విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. పర్యవేక్షణ లేకపోవడం వలన ప్రస్తుతం విద్యారంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 డిఈఓ పోస్టులను, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2018 సంవత్సరం నుంచి ఎడ్యుకేషన్ వ్యవస్థ మొత్తం ఒకే వ్యవస్థలోకి వచ్చాయని, పంచాయతీ రాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యవస్థ లేదన్నారు. దీనివలన అందరికీ పదోన్నతలు కల్పించే అవకాశం ఉందన్నారు. ఏకీకృత సర్వీస్ నిబంధనలను వెంటనే రూపొందించాలని, ఏకీకృత సర్వీస్ కు ఏమైనా ఆటంకాలు ఉంటే ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు దాచుకున్న (జిపిఎఫ్) డబ్బులు కూడా అవసరానికి ఉపయోగపడటం లేదన్నారు. మార్చి 2000 నుంచి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో అమలు చేస్తాం, ఈ నెలలో అమలు చేస్తామని ఉపాధ్యాయులను మోసం చేసుకుంటూ వస్తుందని విమర్శించారు. డి ఎ, పి ఆర్ సి పెండింగ్ బిల్లులను వెంటనే విడు దల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘా లతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురుకు లాల ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, పని వేళలను శాస్త్రీయంగా మార్చాలని డిమాండ్ చేశారు

## "మడుపల్లి ""క్యాలెండర్ ఆవిష్కరించిన భట్టి



.చింతకాని జనవరి 8 ప్రభాతవార్త

ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ క్యాలెండర్ ను తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్,ప్రణాళిక.మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంలో భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో విరివిగా తీసుకుపోవటంలో మడుపల్లి భాస్కర్ కృషి అభినందనీయమన్న రు సుమారు 4000 క్యాలెండర్స్ ను మల్లు భట్టి విక్రమార్క, నందిని ఫోటో తో ముద్రించటం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చల అన్వేష్, చింతకాని మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,చింతకాని మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమూర్తి రామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప,మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే పాష, , ఓర్స్ వీరభద్రం, తిరుపతి గోవిందరావు,కొర్లపాటి అంజి, ఎస్కే అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

బోనకల్, ప్రభాతవార్త :

ద్యార్థులకు నేను ప్రకారం భోజనం పెట్టాలని మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్, మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను బుధవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లడుతూ. విద్యార్థులకు ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనం అందించాలని , మంచినీటి కొరత లేకుండా చుడాలని, వంటశాలను ఎప్పటికప్పుడు



పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలియజేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. మధ్యాహ్నం భోజనం సరిగా పే డుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని, మంచి ఫలితాలతో పాఠశాలకు, తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించి ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ 1 గుగులోతు లక్ష్మణ్ , గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి , పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా కూలి మృతి

మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మహిళా కూలీ మృతి చెందిన ఘటన మిర్యాలగూడ మండల పరిధిలో జరిగింది. మిర్యాలగూడ గ్రామీణ-2 ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాష్‌నగర్‌కు చెందిన వెలిజాల యాదమ్మ(54) అనే మహిళ వరి నాటు వేసేందుకు కూలీకి వెళ్లింది.పొలంలోని బోర్ వద్ద మధ్యాహ్నం అన్నం తిని చేతులు కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు బోర్లో పడి ఊపిరి అడక మృతి చెందింది.మృతురాలి కొడుకు అంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సర్వస్వతమ్మ మృతదేహానికి నివాళులు



బోనకల్. ప్రభాతవార్త,,

మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన చావా సరస్వతమ్మ (94) మృతదేహానికి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మండల అధ్యక్షుడు గార్లపాటి చిన్న రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. చావ సరస్వతమ్మ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు సద్దా బాబు, నాయకులు కూచిపూడి లక్ష్మణరావు, కే సౌభాగ్య లక్ష్మి, నరసింహ ఆచార్యులు, ఏ అంజయ్య, కవిత, బి నరసింహారావు, కే వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయరు తుళ్లూరు రమేష్ తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఇరుముడి



బోనకల్ : ప్రభాతవార్త,,

మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో మంగళవారం అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రావుట్ల సత్యనారాయణ చారి, మెట్టెల నాగరాజు, చింతల లక్ష్మణ్ రావు గురు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగింది . అనంతరం సుమారు 600 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అయ్యప్ప స్వాములు గ్రామంలో సాయంత్రం ఊరేగింపుగా బయలుదేరి శబరిమలైకి తరలి వెళ్లారు. భక్తులు అయ్యప్ప స్వాములకు వారు పోసి, కొబ్బరికాయలు కొట్టి,కానుకలు సమర్పించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, చిరునోముల శివాలయం పూజారి రంగయ్య శాస్త్రి భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమం జయప్రదం చేశారు.

## సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్టల పరిశీలన

బోనకల్, ప్రభాతవార్త,,

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో స్టేషన్ కి అనుబంధంగా మెగా వాట్ సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి సర్వే నెంబర్ 55 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి ని వివిధ పార్టీల నాయకులతో మండల తాసిల్దార్, ఎంపీడీవో బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, స్నేహంజలి మండల సమైక్య ఏపిఎం యద్దనపూడి పద్మలత, గిర్దావర్ 1 గుగులోతు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, బిజెపి జిల్లా నాయకులు తాళ్లూరి సురేష్, విద్యుత్ శాఖ ఏఈ మనోహర్, సర్వేయర్ సత్యనారాయణ, జనసేన పార్టీ మండల నాయకులు డేవిడ్, ఐకెపి సీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెప్పోత్సవం



-రేపు ఉత్తరద్వార దర్శనం

-సర్వం సిద్ధం

-సర్వాంగ సుందరంగా

అలంకరించిన హంస వాహనం

-తెప్పోత్సవంలో ప్రధాన ఆకర్షణగా

బాణసంచా

-ఎటువంటి అవాంఛనీయ

సంఘటనలకు చోటు లేకుండా

1300ల మంది పోలీసు బలగాలతో

కట్టుదిట్టమైన బందోబస్తు

-ప్రపంచ స్థాయిలో గుర్తించే విధంగా

ఉత్తరద్వారదర్శనం నిర్వహణ

-హాజరుకానున్న మంత్రులు,

ప్రజాప్రతినిధులు

-ఎప్పటికప్పుడు ఏర్పాట్లను సమీక్షిస్తున్న

జిల్లా కలెక్టర్, ఎస్పీ

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో ప్రథమ ప్రధాన ఘట్టమైన



తెప్పోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో శ్రీస్వామి వారు సీతా,లక్ష్మణ సమేతుడై గౌతమీ నదిలో ప్రత్యేకంగా అలంకరించిన తెప్ప(హంసవాహనం)పై ఆశీనులు అయ్యి సూర్యస్తమం వేళ భక్తుల జన సందోహం నడుమ మూడు సార్లు విహరించనున్నారు.ఈ నేపథ్యంలో తెప్పను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆదివారం రెవెన్యూ, పోలీసు, ఎండోమెంట్,ఇరిగేషన్ శాఖల అధికారులు ట్రయనరన్‌ను సైతం నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతం అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ తెప్పోత్సవ మహోత్సవంలో బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అదేవిధంగా శుక్రవారం ఉదయం స్వామి వారి ఉత్తర ద్వారంలో దర్శనమివ్వనున్నారు. ఈ యేడు అధిక సంఖ్యలో భక్తులు దర్శంచుకోనున్న తరుణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికార యంత్రాంగం పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తించే విధంగా ఉత్తరద్వారదర్శనం నిర్వహణకు అధికారులు కార్యాచరణను సైతం రూపొందించారు. సామాజిక మాధ్యమాల్లో భక్తులకు టిక్కెట్ల క్రయవిక్రయ వివరాలను సైతం పొందుపరుస్తున్నారు. భక్తులందరూ సులువుగా టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అదేవిధంగా ఉత్తరద్వార దర్శనానికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్న తరుణంలో తగిన ఏర్పాట్లను పూర్తిగావించారు.

**-సర్వం సిద్ధం :** భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనంలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నారు. తెప్పోత్సవం నాడు భక్తులందరూ దర్శించుకునేలా సెక్టార్ క్యూలైన్, ఉత్తరద్వార దర్శనానికి టిక్కెట్లు, ఉచిత దర్శనంలకు సంబంధించిన సెక్టార్‌ల ఏర్పాటు పనులను చేపట్టారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. పుష్కరఘాట్‌లను శుభ్రం చేసి తాత్కాలిక డ్రెస్సింగ్ రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో గోదావరి నది తీరం వద్ద భక్తులు పుణ్యస్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంబవించకుండా హెచ్చరిక బోర్డులను, వలలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గజ ఈతగాళ్ళను కూడా సిద్ధంగా ఉంచారు. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ పర్యవేక్షిస్తున్నారు.

**-1300ల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు :** ఈ మహోత్సవాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ మేరకు 1300 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. బ్రిడ్జి మీదుగా భద్రాచలం వచ్చే భక్తులకు అయ్యప్పస్వామి వారి దేవాలయం సమీపంలో గల ఆర్ అండ్ బీకు చెందిన ఖాళీ స్థలంలో ఫోర్ వీల్ పార్కింగ్ ప్రదేశాన్ని కేటాయించారు. అదేవిధంగా చర్ల రోడ్డు నుంచి వచ్చే వాహనదారుల కొరకు కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా గల మార్కెట్ యార్డ్‌లో, కూనవరం రోడ్డు నుంచి వచ్చే వాహనదారులకు జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పార్కింగ్ ప్రదేశాన్ని కేటాయించారు. ఈ మేరకు భక్తులకు పార్కింగ్ ప్రదేశం సూచించేలా పోలీసు శాఖ అధికారితో కూడిన సిబ్బందితో పార్కింగ్ ప్రదేశాల వద్ద విధులను కేటాయించారు. క్యూలైన్‌లలో భక్తులు తోపులాట జరగకుండా దేవస్థానానికి వచ్చే దారిలో వాహనాలకు అనుమతి లేకుండా, భక్తులు అస్వస్థతకు గురైతే వెంటనే సీపీఆర్ చేయడానికి, చికిత్సకు తరలించడానికి సిబ్బందిని నియమించారు. భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ట్రాఫిక్‌కు సైతం అంతరాయం కలగకుండా ప్రధాన రహదారుల వెంబడి పోలీసు శాఖ అధికారులకు విధులను కేటాయించారు. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ పర్యవేక్షిస్తున్నారు.

## పర్యాటకులను ఇంటి బంధువుల్లా ఆహ్వానించాలి

కలెక్టర్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పర్యాటక ప్రాంతంగా గుర్తించిన దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప ప్రాంతానికి పర్యాటకులు సందర్శించడానికి వస్తే ఇంటి బంధువుల్లా వారిని ఆహ్వానించి అతిథి మర్యాదలు చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ తెలిపారు. బుధవారం రాత్రి దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప గ్రామాన్ని ఆయన సందర్శించి గ్రామస్తులతో మాట్లాడుతూ ... పర్యాటకులను అతిథి మర్యాదలతో ఆహ్వానించి, వారికి గిరిజన సాంప్రదాయ, పూర్వ వంటకాలతో రుచి చూపించాలని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అతిథి మర్యాదలు చేయాలని తెలిపారు. పాతకాలపు గృహాలు, గిరిజన సాంప్రదాయ నృత్యాలు,పడవ ప్రయాణం, గిరిజనుల ఆర్చరీ, వారికి కనువిందు చేసేలా ప్రదర్శించాలన్నారు. తప్పకుండా పర్యాటకులు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనానికి వచ్చి బొజ్జిగుప్ప పర్యాటక ప్రాంతాన్ని సందర్శిస్తారని, వచ్చే పర్యాటకులకు గ్రామస్తులంతా ఆహ్వానం పలకాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ఆదివాసీలు, వండిన వంటకాలను పరిశీలించారు. తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, సెర్ప్ ఏపీఎంలు హేమంతిని, కిషోర్, పలువురు వివిధ శాఖల అదికారులు, పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లి వేడుకలకు ముస్తాబైన క్రీస్తుజ్యోతి కళాశాల

- విద్యాసేవలో 25

వసంతాలకు ఏర్పాట్లు పూర్తి

- 10న మల్లు, తుమ్మల,

పొంగులేటి రాక....

*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*





ఈ ప్రాంత పేద విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం కోసం 2000 సంవత్సరంలో రెడ్డిగూడెంలో క్రీస్తుజ్యోతి కళాశాల ఏర్పాటు చేయగా విద్యాసేవలో 25 వసంతాల పేరుతో ఈ నెల 10వ తేదీన సిల్వర్ జూబ్లి వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు. కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కళాశాలను అందంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల భవనాలు కార్పోరేట్ కళాశాల స్థాయిలో నిర్మించడంతో అప్పటి బిషప్ డాక్టర్ మైపన్ పాల్ కృషి అమోఘం అని చెప్పవచ్చు. ఈ నెల 10వ తేదిన జరిగే కార్యక్రమం ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ కొరివి థోమస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మర్సకట్ల శ్రీకాంత్, ఫైనాన్షియల్ అడ్మినిస్ట్రేటర్ ప్రిన్సి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, జిల్లా బిషప్, సగ్గి ప్రకాష్ హాజరు కానున్నారని, అలాగే సిల్వర్ జూబ్లి వేడుకలకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. తమ కళాశాలలో చదివిన ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. బి. సోని, షేక్ ఆరిఫా రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కోపెల అప్పారావు, అబ్రహం పాల్గొన్నారు.

**సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహించడం అభినందనీయం...**

**- బ్రదర్ జేవియర్ అమల్...**

క్రీస్తు జ్యోతి కళాశాలలో సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహించడం అభినందనీయం అని కళాశాలలో 22 సంవత్సరాల క్రితం ప్రిన్సిపాల్‌గా పనిచేసిన బ్రదర్ జేవియర్ అమల్ కొనియాడారు. సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహిస్తున్నారని తమకు సమాచారం అందగానే సంబరపడ్డానని, కళాశాల అభివృద్ధిలో ఆనాడు తాను కూడా కృషిచేసానని గుర్తు చేశారు. రెండు దశాబ్దాల నేపథ్యంలో జరుగుతున్న సిల్వర్ జూబ్లి వేడుకలకు పూర్వ విద్యార్థులు ఎందరో ప్రయోజకులు అయ్యారని గుర్తుచేశారు.

**కార్పోరేట్ స్థాయిలో ల్యాబ్‌లు...**

జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌లు అధునాతనంగా ఏర్పాటు చేశారు. ఒక మాటలో చెప్పాలంటే కార్పోరేట్ కాలేజీల స్థాయిలో ల్యాబ్‌లు ఏర్పాటు చేసి ఫీజు తక్కువతో విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేసి గుర్తింపు పొందారనడంలో సందేహం లేదు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**

**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన భట్టి విక్రమార్క**

*ఖమ్మం జనవరి 8, ప్రభాత వార్త :*

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉదయం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వీడియో సమావేశంలో పాల్గొన్న ..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 4 ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు, ఇంకనూ 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో తదుపరి చర్యలకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు

*క్రైమ్ ఖమ్మం జనవరి 8 ప్రభాతవార్త :*



జిల్లా పోలీస్ కమి షనర్ సునీల్ దత్ బుధవారం పోలీసు సిబ్బందికి నగదు అవార్డులను స్వయంగా అందజేశారు నగరంలోని ఇటీవల కాలంలో అపార్ట్మెంట్లో దొంగతనం ఘటనతో పాటు పలు చోరీ కేసుల్లో నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన వారిని అభినందించారు నవీన్ అనే వ్యక్తి పలు దొంగతనాలు కేసుల్లో పట్టుకోవడానికి పోలీస్ శాఖ చాకచక్యంగా వ్యవహరించారు సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి సర్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగిత్య గజేంద్ర శ్రీనివాస్ సుధాకర్లకు కమిషనర్ నగదును బహుకరించారు .

## సిపిని కలిసిన గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్స్ సంఘ నాయకులు

*ఖమ్మం ప్రభాతవార్త*

ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జానీ ఆధ్వర్యంలో సంఘ నాయకులు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ,ఏసీపీలు తిరుపతిరెడ్డి ,రమణమూర్తి లను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం పోలీస్ అధికారులను కలిసిన ఆయా నాయకులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సంఘం తరఫున ముద్రించిన నూతన సంవత్సర డైరీని వారికి అందజేశారు. ఈ సందర్భంగా సిపి సునీల్ దత్ సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సంఘ నాయకులు గోవింద్ భద్రం . వడ్లకొండ శ్రీనివాస్ ,నరసింహారావు,ఢిల్లీ ప్రసాద్ పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనారిటీలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సత్యనారాయ**

*ఖమ్మం, జనవరి 8, ప్రభాత వార్త :*

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" క్రింద అందించు ఉచిత కుట్టు మిషన్ల కొరకు క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఆన్లైన్ వెబ్ సైట్ tgobmms.cgg.gov.in లో ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం 5వ తరగతి విద్యార్హత కలిగి, 21 నుండి 55 సంవత్సరాల వయస్సు గల నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఆన్ లైన్ చేసిన తర్వాత దరఖాస్తుతో పాటు బిసిసి కుల ధృవీకరణ పత్రం/ బాప్టిసమ్ సర్టిఫికేట్, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్ రెండూ లేకపోతే గ్రామీణ ప్రాంతం వారికి లక్షన్నర, పట్టణ ప్రాంతం వారికి రెండు లక్షలు మించకుండ ఆదాయ ధృవపత్రం, నివాస ధ్రువీకరణకు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్/ఆధార్ కార్డ్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్, విద్యార్హత సర్టిఫికెట్ కాపీలను జత చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయములో సమర్పించాలని, ఇతర వివరాల కొరకు సెల్ నెంబర్ 9704003002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## డిఆర్డిఓ నుంచి మయూరి సెంటర్ రోడ్డు ఆక్రమణలు తొలగింది

**పాల్గొన్న మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్**

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 8 ప్రభాత వార్త*



ఖమ్మం నగరంలోని డి ఆర్ డి ఓ కార్యాలయం వద్ద నుంచి మయూరి సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా రోడ్డుని ఆక్రమించి కట్టిన రాంపులు , దిమ్మెలను , హోర్డింగ్స్ బోర్డ్స్ ని మరియు చికెన్ షాపులు నూడిల్స్ పాయింట్ ,డబ్బా కొట్లని, రోడ్డుమీద వేసినటువంటి రేకులని టౌన్ ప్లానింగ్ అధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి బుధవారంన్నతో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మమ్మద్ షఫీ ఉల్లా, టౌన్ ప్లానింగ్ ఎ సి పి వసుంధర, డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## 19వ డివిజన్లో ముమ్మరంగా చెత్త సేకరణ

**పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ చామకూరి**

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 8 ప్రభాత వార్త*



ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లో ఇంటింటికి తిరిగి చెత్తను ట్రాక్టర్ కి ఎక్కించడం జరిగినది. ఈ డివిజన్లో ప్రతిరోజు కార్పొరేటర్ చెత్త ట్రాక్టర్ వెనుక చెలిలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తమ డివిజన్లో చెత్త సేకరణ వరంగల్ జరుగుతున్నట్లు ప్రభాతవార్తకు ఆయనతెలిపారు ఈ కార్యక్రమం లో పాషా, మాడుగుల నాగేశ్వరరావు, బాల, కంపసాటి వెంకన్న, శివరాం, కాట్ల నరసింహారావు, మల కొండయ్య, శీలం నాగేశ్వరరావు, శీలం రాము, 9వ నెంబర్ రోడ్ మురళి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారం ఏర్పాటు

**జూలకంటి సతీష్ కుమార్ చైర్మన్ శ్రీ రంగనాథ భక్తబృందం..**

*ఖమ్మం కల్చరల్ జనవరి 8 ప్రభాతవార్త:*



ఖమ్మం రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 10న శుక్రవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి సందర్భంగా తెల్లవారుజామున 2 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకము . ఉదయం 430 గం.లకు ఆండాళ్ అమ్మవారి పల్లకి సేవ , ఉ. 530 గం.లకు ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుగుతుందని అన్నారు . వైకుంఠ ఏకాదశి రోజున సాయంత్రం శ్రీ రంగనాథ స్వామి వారి గ్రామోత్సవం (ఊరేగింపు) , 11 న శనివారం ద్వాదశి కుడారోత్సవం సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి వారికి 108 గిన్నెలతో పాయసం నివేదన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం , ది.13 న సోమవారం గోదా శ్రీ రంగనాథ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైకుంఠద్వారంలో శ్రీరంగనాథ స్వామి వారిని దర్శించుకొని ఉత్తర ద్వార దర్శన పుణ్యఫలాన్ని పొందాలని చైర్మన్ జూలకంటి సతీష్ కుమార్ , ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , వెంకట కృష్ణమాచార్యులు ఆచార్య సాందీప్ లు కోరారు




## సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాలు నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్ బుధవారం సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేందర్‌కుమార్, సేఫ్టీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు గెలుపేలక్ష్యంగా పనిచేయాలి

**- మణుగూరు మండలం బుగ్గ, సాంబాయిగూడెం**

**బీఆర్ఎస్‌పార్టీ సమావేశాల్లో కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*



ప్రతిఒక్క కార్యకర్త రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని బుగ్గ, సాంబాయిగూడెం గ్రామపంచాయతీలలో జరిగిన బీఆర్ఎస్‌పార్టీ సమావేశాలలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏఒక్క హామీని కూడా అమలుచేయకుండా మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. రైతుభరోసా పేరుతో రాష్ట్రప్రభుత్వం రైతులకు శఠగోపం పెట్టిందన్నారు. గత బీఆర్ఎస్‌ప్రభుత్వ హయాంలోనే అన్ని పథకాలు అమలయ్యాయని, మారుమూల గ్రామాలకు సైతం మిషన్‌భగీరథ నీటిని అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం కాంగ్రెస్‌పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీల పార్టీ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశాల్లో మణుగూరు పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్ నూకారపు రమేష్, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనవాస్, ఆవుల నర్సింహారావు, వేర్పుల సురేష్, ముద్దంగుల కృష్ణ, తాటి రామకృష్ణ, సత్యం, గోపయ్యా, ఎడవెల్లి వెంకటయ్యా, కాయం తిరుపతమ్మ, అన్నమనేని రాజేశ్వరరావు, పేంటుమియా, సునీత, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు కోర్టులో ముగ్గుల పోటీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*

మణుగూరు జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిధిగా కె.సూరిరెడ్డి హాజరై పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రెటరీ రుద్ర వెంకట్, చిర్రా రవి, అంకం సర్వేశ్వరరావు, పద్మావతి, సరస్వతి, సంధ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నుంచి ఇందిరమ్మ ఇండ్లు

**- పినపాక నియోజకవర్గానికి**

**3500ల ఇందిరమ్మ ఇండ్లు**

**- ఇందిరమ్మ మోడల్‌హౌజ్‌కు**

**భూమిపూజ చేసిన**

**ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*



మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్ల మోడల్‌హౌజ్‌కు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి రాష్ట్రంలో 5లక్షల ఇండ్లులేని పేదలకు అందిస్తుందన్నారు. ఈ సంక్రాంతి నుంచి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకం ప్రారంభంకానుందని అందులో భాగంగానే మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్‌హౌజ్‌కు భూమిపూజ నిర్వహించడం జరిగిందన్నారు. పినపాక నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మఇండ్లు ఇవ్వనున్నట్లు, ఇవి సరిపోకుంటే రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్‌శాఖ మంత్రి ద్వారా మరో వెయ్యి ఇండ్లు నియోజక వర్గానికి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇంటిని ప్రతిపేదవారికి అందేవిధంగా కృషిచేస్తామని, ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని, ఎవరైనా దళారులు వస్తే తన దృష్టికి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ జి.శంకర్, మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఆర్ఐ లీలావతి, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు**

**సీపీఎం ప్రతినిధుల బృందం వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*



రైతులను ధాన్యం కటింగ్‌ల పేరుతో ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లపై రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రైతుల ధాన్యం సమస్యను పరిష్కరించాలని కోరుతూ మణుగూరు మండల సీపీఎం ప్రతినిధుల బృందం బుధవారం పగిడేరు గ్రామంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి రైతులు పండించిన ధాన్యాన్ని దళారులు, మిల్లర్లు కలిసి కటింగ్‌ల పేరుతో దోచుకుంటున్నారని, ధాన్యం బాగాలేదని, ఎదోఒక సాకుతో అదనంగా క్వింటాకు రెండు, మూడు కేజీల ధాన్యం తీసుకుంటున్నారని అన్నారు. ఎంతో మంది రైతులు దళారుల, మిల్లర్ల వలన నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కుంజా రాజు, నర్సింహారావు, రాజా, రామారావు, నాగమణి, భద్రయ్యా, సూరయ్యా, నారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో ముగ్గుల పోటీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అత్యంత ఆకర్షణీయంగా ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్ మాట్లాడుతూ.. సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలను కలబోసే విధంగా విద్యార్థులు ముగ్గులు వేశారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా టీఎన్.జ్యోతిరాణి, సువర్ణ, దేవకరుణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీవో జి.రవి, ఏటీవోలు జీవీ.కృష్ణారావు, ఏ.నర్సయ్య, ఎం.శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఆళ్లపల్లి, మణుగూరు మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2లక్షల 50వేల విలువగల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఆళ్లపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన డీసీసీబి డైరెక్టర్

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త జనవరి, 08.*



మండల పరిధిలోని మొండికుంట పంచాయితీ, బిజి కొత్తూరు గ్రామానికి చెందిన పగడాల ప్రమీల ఆనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకుని వారి స్వగృహం కు వెళ్లి ప్రమీల భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య.ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి,మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ పాటించని వార్డెన్ లును సస్పెండ్ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి**

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 08:*

అశ్వాపురం మండలం లోని ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ హాస్టల్లో నూతన మెనూ ని పాటించని వార్డెన్లను వెంటనే సస్పెండ్ చెయ్యాలని బుధవారం రోజున జరిగిన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి అన్నారు. సాయి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మెనూ పాటించకుండా వార్డెన్ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,మెనూ ప్రకారం విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా గతం లాగే వ్యవహరిస్తున్నారని కొత్త మెనూ వచ్చిన దాంట్లో కూడా కోతలు విధిస్తూ విద్యార్థులకు నాసిరకమైన భోజనాన్ని అందిస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు, వార్డెన్లు మాత్రం దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లాస్థాయి అధికారులు హాస్టళ్లపై పర్యవేక్షణ లేకపోవడం వాటిని నియంత్రించకపోడం ప్రధాన లోపంగా ఉందని అన్నారు. మంచినీళ్లు మరుగుదొడ్లు మూత్రశాలలు, హాస్టల్లో శుభ్రం లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురికావడం ప్రధాన కారణాలుగా ఉన్నాయని, మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రతి జిల్లా కలెక్టర్ నెలకు ఒకసారి అయినా ఏదో ఒక హాస్టల్లో నిద్రపోవాలని వారి సమస్యలు తెలుసుకోవాలని చెప్పినప్పటికీ ఎక్కడ కూడా ఇది పూర్తిస్థాయిలో అమలకు నోచుకోవడం లేదని, దీనివల్ల వార్డెన్ల శాఖ జిల్లా బాధ్యులు దీనిపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదని రాష్ట్రంలో హాస్టల్లో పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో వాటిని మూసుకోవడం తప్ప వేరే మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు, రాజు, సాయి గణేష్, రాజ్ కమల్, మధు, నిఖిల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన కల్పించిన వైద్యురాలు

. ఇల్లెందు, జనవరి 8, ప్రభాతవార్త:

15 రోజులకు పైగా దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, ఆయాసం, తరచూ రక్తం పడడం, మెడ చుట్టూ, సంకలో, గజ్జల్లో గడ్డలు వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వైద్యురాలు కవిత తెలిపారు. బుధవారం నిక్షయ్ షివిర్ లో భాగంగా రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 24 ఏరియాలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న వందరోజుల కార్యక్రమం నిక్షయ్ షివిర్ అన్నారు. దేశంలో క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలు ఉన్నాయన్నారు. అందులో మన జిల్లా ఒకటని తెలిపారు. క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. లేకుంటే క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో



మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. గతంలో క్షయ వ్యాధి మందులు వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు, దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవచ్చు అన్నారు. అవగాహన ద్వారా కుటుంబ సభ్యులకు, సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం ప్రతినెల 1000 రూపాయలు అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందన్నారు. వ్యాధి లక్షణాలున్న వారి వద్ద నుండి 15 రకాల శాంపిల్స్ కలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ రవి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ఉన్నారు.

# సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అవార్డు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.వీ లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో భాగంగా మంగళవారం రాత్రి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా,




అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది. సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడంపై సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో.. ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు శ్రీమతి రూపేందర్ బ్రార్, శ్రీమతి విస్మితా తేజ్, సింగరేణి జీఎం శ్రీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అజ్గర్ నిఖార్సైన నిజాయితీగల కమ్యూనిస్టు నాయకుడు

గుండాల, ప్రభాతవార్త

ప్రస్తుత రాజకీయాలలో నికార్సై నిజాయితీగల కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు అజ్గర్ను కోల్పోవడం బాధాకరమని వక్తలు అభిప్రాయపడ్డారు. గుండాల మండల కేంద్రంలో బుధవారం కామ్రేడ్ యస్కే అజ్గర్ గారి దశదిన కర్మల భాగంగా ఎస్కే ఆజాద్ , ఎస్కే షాహిద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఈసం శంకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేసు ఎల్లయ్య మాట్లాడుతూ విలువల్లేని రాజకీయాలు రాజ్యమేలుతున్నటువంటి తరుణంలో విలువలతో కూడిన నిజాయితీ గల కమ్యూనిస్టు కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమని వారిలోటు పూడ్చలేనిదన్నారు. కామ్రేడ్ అజ్గర్ అనేక కష్టాలు నష్టాలు ఎదురైన మొక్కవోని దీక్షతో చివరిదాకా ఆదర్శ కమ్యూనిస్టు గానే



జీవించాడని అన్నారు కొందరు నాయకులు కమ్యూనిస్టులుగా ఉండి అడ్డదారులు తొక్కినా కాని తాను మాత్రం ఆదర్శాల బాటలోని పయనించాడని అన్నారు అలాంటి నాయకులను ప్రేరణగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో వాగబోయిన రమేష్ కాంగ్రెస్ నాయకులు ఖదీర్ ఊకే బుచ్చయ్య ఎండి మహమూద్ గడ్డం శ్రీను తెల్లం రాజు బచ్చల లక్ష్మయ్య గంగాధరి వినయ్ కోరం చిన సమ్మయ్య రవివర్మ జగదీష్ ప్రణయ్ నాసిర్ మొక్క నవీన్ దశరధి పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సర్టిఫికెట్ అప్పగింత

టేకులపల్లి, ప్రభాతవార్త:

పోగొట్టుకున్న సర్టిఫికెట్స్ ను నిజాయితీగా కొందరు అప్పగించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన బానోత్ భద్రమ్మ తన పదవ తరగతి కి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను తీసుకొని కొత్తగూడెం వెళ్లే క్రమంలో కొత్తగూడెం క్రాస్ రోడ్ సమీపంలో జారిపోయింది. ఇదే క్రమంలో గుండాల మండలానికి చెందిన మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సి ఆర్ పి కు అవి దొరకడంతో వాటిని మండల విద్యాశాఖ



అధికారి అజ్మీర జగన్ కు అందజేసినట్లు తెలిపారు. టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ము త్యా ల పా డు గ్రామానికి చెందిన బానోత్ భద్రమ్మ కు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది తదితరులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ।నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిఎం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఈరోజు జి.ఎం కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణియులందరికీ ప్రేరణ కలిగేలా సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సంక్షేమానికి సామాజిక సేవకు ప్రతీకగా ఈ నూతన క్యాలెండర్ రూపొందించబడిందన్నారు. ఈ క్యాలెండర్ ప్రతి ఒక ఉద్యోగి లో నూతన ఆనందాన్ని నింపుతుందని ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది ఏరియాకు కేటాయించిన బొగ్గు లక్ష్యాలను రక్షణతో సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్వోటుజియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా కార్యాలయం పై దాడి హేయమైన చర్య

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రాంచందర్ నాయక్ ఇల్లందులో మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి కార్యాలయంపై అమానుషంగా దాడికి పాల్పడడం కాంగ్రెస్ గుండాగిరికి నిదర్శనం అన్నారు. రాజకీయలలో విమర్శ,ప్రతి విమర్శ సహజం. ఇది ప్రజాస్వామ్య దేశం ఈ సంగతిని మరిచి భౌతిక దాడులకు పూనుకోవడం కాంగ్రెస్ విషకౌగిలికి అద్ధం పడుతుందన్నారు.ఈ దేశాన్ని అవిచ్ఛనంగా పాలించి దేశాన్ని అన్నివిధాల దివాళ తీయించిన పాపం వెంటాడుతోంది కాబట్టే మతి భ్రమించి, విచక్షణ కోల్పోయి కార్యాలయాలమీద దాడులు,వ్యక్తుల మీద దాడులకు . కాంగ్రెస్ దౌర్జన్యాలకు తెగబడుతున్నారని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం కాబట్టి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు,హామీలను తుంగలో తొక్కి ప్రశ్నించే వారిమీద దాడులు చేసి కాలం గడుపుకుందాం అనుకుంటే మీ కంటే ముందు పదేళ్లు పాలించిన వారికీ ఏ గతి పట్టిందో అంతకంటే ఘోరమైన గతి మీకు పడుతుంది అనడం నిస్సందేహం. దేశ వ్యాప్తంగా బలంగా ఉన్నా భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు దాడులు చేయాలనుకుంటే మీ పరిస్థితి ఏమిటి? కానీ బీజేపీ ఇలాంటి అప్రజాస్వామ్య పద్ధతులు అవలంభించదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొల్లి సంజీవ రెడ్డి, రాష్ట్ర ఓ బి సి మోర్చా నాయకులు మావునూరు మాధవ్, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, ఓ బి సి మోర్చా జిల్లా నాయకులు శాసనాల రామయ్య, మహిళ మోర్చా నాయకురాలు సుచిత్ర పాసి, పట్టణ ఉపాధ్యక్షుడు శివకుమార్ ఖండెల్ వాల్, పట్టణ కార్యదర్శి మండవ రాజు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ను దర్శనం చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు

టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం బొజ్జాయిగూడెం గ్రామంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ను దర్శించుకుని మొక్కులు తెచ్చుకున్నారు. నియోజకవర్గ ప్రజలు అందరు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, శివ, ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -దుమ్ముగూడెం పోలీసుల అవగాహన



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుమ్ముగూడెం పోలీసులు, ప్రజలకు అవగాహన కల్పించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌సింగ్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం, దుమ్ముగూడెం తదితర గ్రామాల వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ ప్రజలతో మాట్లాడుతూ ... ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని, మీ ప్రమేయం లేకుండా లేని విషయాల్లో మోసగాళ్ళు మిమ్మల్ని బురిడి కొట్టిస్తారని, మీ దగ్గర నుంచి డబ్బులు దండుకుంటారని, వాటిపై జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఒక కొత్త నెంబర్ నుంచి కాల్ లేదా వీడియో కాల్ వస్తుందని, కాల్ లిఫ్ట్ చేయగానే ప్రభుత్వ పోలీసు అధికారులమని చెప్పి, మీ కుటుంబసభ్యులు, స్నేహితులు, డ్రగ్స్, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డారని, లేదా మీ పేరు మీద డ్రగ్స్, తప్పుడు పాస్‌పోర్ట్‌లు వచ్చినట్లుగా నిషేధిత వస్తువులు వచ్చినట్లు చెప్పి మీరు చట్టపరంగా చిక్కుల్లో పడతారని నమ్మేలా చేస్తారని, తరువాత కేసు డీల్ చేసుకునేందుకు డబ్బులు అడుగుతారని, ఇలాంటి మోసాలకు గురి కావద్దని, చట్టాన్ని అమలు చేసే సంస్థలు, వీడియో కాల్స్ ద్వారా అరెస్టు చేయవని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఎస్సై అవగాహన కల్పించారు. మీ మొబైల్ ఫోన్‌లో ఓటీపీ, బ్యాంకు ఖాతా నెంబర్‌లు, ఆధార్ నెంబర్‌లు పోలీసు వాళ్ళు డీపీతో వచ్చిన కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక వేళ ఇలాంటివి ఏమైనా మీ మొబైల్ ఫోన్‌కు వచ్చినట్లు అయితే వెంటనే స్పందించి పోలీసు శాఖకు కానీ, 1930 నెంబర్‌కు గాని ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

### -ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తవద్దు

### -జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు





**భద్రాచలం, ప్రభాతవార్త :**
తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శన మహోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భాద్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా రోహిత్‌రాజు అన్నారు.బుధవారం పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలోసెక్టార్ల వారీగా కేటాయించిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెప్పోత్సవం, వైకుంఠ ద్వారదర్శన ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని అత్యంత వైభవంగా జరగనున్న తెప్పోత్సవం,ఉత్తర ద్వార దర్శన ప్రదేశాలలో విధులు నిర్వర్తించే అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.1300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణంలో జరిగే ఉత్సవాలకు పోలీసు వారు సందర్భానుసారంగా విధించే ఆంక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## జెన్‌కో ఎఇ కొలువు సాధించిన మండల యువతి



**దమ్మపేట, జనవరి 8 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామానికి చెందిన కుంజా రేవతి తెలంగాణ జెన్‌కో ఎఇగా కొలువు సాధించారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి పాల్వంచ ఎఇగా జాయిన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా బుధవారం తాను చదువుకున్న పాఠశాలలో తనకు సహకరించిన ఉపాధ్యాయులను కలిసేందుకు కుంజా రేవతి రావడం జరిగింది. కాగా మొద్దులగూడెం పాఠశాల హెచ్‌ఎం బండి శ్రీనివాస్‌రెడ్డి సదరు యువతిని అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్దొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల బొటానికల్ టూర్



**అశ్వారావుపేట రూరల్, జనవరి 8 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల అశ్వారావుపేట ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు బొటానికల్ టూర్‌ను స్థానిక అగ్రికల్చర్ కళాశాలకు బుధవారం తీసుకువెళ్ళారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ స్రవంతి, ఎన్ చరితలు విద్యార్థిలకు వివిధ రకాలైన మొక్కలు, సేంద్రీయ పద్దతులు, పుట్టగొడుగుల గురించి వివరించారు. ముఖ్యంగా సుగంధ ద్రవ్యాల మొక్కల గురించి, వాటి సగు విధానాల గురించి వివరించి వారికి వ్యవసాయం అంటే కష్టం కాదు వ్యవసాయం అంటే ఇష్టం అనే భావనను కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ డి నరి ్సంహారావు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడితో విద్యలో రాణించలేరు

**మహబూబాబాద్ రూరల్,జనవరి8,ప్రభాతవార్త:**
మానసిక ఒత్తిడితో విద్యలో రాణించలేరని హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ప్రొగ్రామ్స్ సంస్థ ట్రైనర్ రావుల యాదగిరి అన్నారు. బుధవారం స్థానిక బాలికల కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆందోళనకు, ఒత్తిడికి గురవుతూ జీవితంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి విద్యార్థి మానసిక ఒత్తిడి ఉన్నట్లైతే ఏది సాదించలేరని అన్నారు. పరీక్షల భయం, సెలబస్ భయం, ఇతరులతో పోల్చడం, అవహేళనకు గురవడం తదితర భయాలు తొలిగి పోవాలంటే మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. మనసుకు ప్రశాంతత రావడం కోసం మెడిటేషన్ అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి ఆలోచనలు రెండు విధాలుగా ఉంటాయని ఒకటి మంచి ఆలోచన, రెండు చెడు ఆలోచన. ప్రతినిత్యం మన మెదడుకు ఎలాంటి ఆలోచన కలిగిన విత్తనాలు నాటుతామో అలాంటి ఫలితమే ఉద్భవిస్తుందని అన్నారు. సంతోషంగా ఉండే విధంగా మన ప్రయత్నం, మన అలవాట్లు నడవడిక ఏర్పర్చుకోవాలని అప్పుడే పరిపూర్ణ వ్యక్తులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంసి కుమార్, స్వాతి, పర్వీన్, సాదిక్‌అలీ, రవికిరణ్, శ్రీనివాస్, కిరణ్, సురేందర్, నవీన్, రియాజ్, పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**దమ్మపేట, జనవరి 8 ప్రభాతవార్త:**
రైతాంగ సమస్యలను పెడచెవిన పెడుతున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ అఖిత భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో ఎఐయుకెఎస్ జాతీయ కన్వీనర్ కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యలు పరిష్కరించాలని ఎన్నో ఏళ్ళగా దేశంలో రైతాంగం పోరాడుతుందన్నారు. ఈక్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నాయి కాని మాట తప్పుతున్నాయని అన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన నిర్ణయించాలని, ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని, రైతుభరోసా రూ.15వేలు ఇవ్వాలని, పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పంజాబ్‌లో 45రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగత్ సింగ్ దేవీలాల్ డిమాండ్ నెరవేర్చాలని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రపతితో రైతులు చర్చిండానికి నిరాకరించడం అన్యాయమని అన్నారు. పలు డిమాండ్‌లపై ఆల్‌ఇండియా డిమాండ్ డే నేపధ్యంలో నేడు అనగా గురువారం జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, రమేష్, దుర్గమ్మ, ముత్యాలరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ నియంత్రణతో రోడ్డు ప్రమాదాల నివారణ



**అశ్వారావుపేట రూరల్, జనవరి 8 ప్రభాతవార్త:**
స్వీయ నియంత్రణ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని స్థానిక మెటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురష్కరించుకొని స్థానిక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుభద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వరకూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత ఏడాది దేశంలో 5లక్షల వరకూ రోడ్డు ప్రమాదాలు జరిగాయని అందులో 1.50లక్షల వరకూ ప్రాణాలు పోగొట్టుకోగా పలువురు అంగవైకల్యానికి గురయ్యారని అన్నారు. రాష్ట్రంలో 50వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. కావున రోడ్డు భద్రతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటిసి ఎన్నికల నగారా మోగింది ఈనెల 31న ఎన్నికల నిర్వహణ

*బూర్గంపహాడ్ ,జనవరి 8, ప్రభాతవార్త:*

సారపాక లోని ఐటిసి కర్మకారంలో గుర్తింపు సంఘం ఎన్నికల నగారా మోగింది ఎన్నికల ఈనెల 31న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరించారు ఖమ్మంలోని డిసిఎల్ కార్యాలయంలో బుధవారం ఐటిసి ట్రేడ్ యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఈ నెల 31న ఉదయం 6:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు అదే రోజు సాయంత్రం ఫలితాలను విడుదల చేస్తామని ప్రకటించారు ఐటిసి కర్మాగారంలో ప్రస్తుతం 1953 మంది పెర్మనెంట్ కార్మికులు ఉన్నారు పోటీల్లో ఉన్న ఐదు గుర్తింపు సంఘం యూనియన్లకు సంబంధించి గుర్తులను ఎన్నికల అధికారులు ఖరారు చేశారు ఎన్నికల తేదీ వెలువడడంతో ఐటిసి పారిశ్రామిక ప్రాంతం తో పాటు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికుల గ్రామాలలో ఎన్నికల వేడి రాజుకుంది గుర్తింపు సంఘం ట్రేడ్ యూనియన్లు ఎవరికి వారే గెలుపు ధీమాతో గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టారు క్యాంపు రాజకీయాలు ఇప్పటికే ప్రారంభించారు కాగా ఎన్నికలకు ఇంకా 20 రోజులే సమయం ఉండడంతో ప్రచారం తారస్థాయికి చేరుకుంది న్యూట్రల్ గా ఉన్న ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ట్రేడ్ యూనియన్ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు

## వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి , ఇద్దరికీ తీవ్ర గాయాలు

*బూర్గంపహాడ్, జనవరి 8,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలంలో పలుచోట్ల రహదారులు రక్త మోడాయి.వేరువేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మృతి ఇద్దరుకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద కృష్ణ సాగర్ వెళ్లే రహదారి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు హరి ప్రసాద్ (43) కొత్తగూడెం రైతు బజార్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సారపాక ఐటీసీలో క్యాజువల్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. మృతుడు కొత్తగూడెం నుండి తన ద్విచక్ర వాహనంపై మణుగూరు క్రాస్ రోడ్డు మీదుగా వెళ్తున్న క్రమంలో మణుగూరు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు . స్థానికులు ఎస్సై రాజేష్ కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య స్నేహ వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య స్నేహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సారపాక లోని ఐ టి సి వుడ్ యార్డ్ నందు కర్ర ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న కోణాల తంబి జస్వంత్ వయసు 25 బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ట్రాక్టర్ లో కర్ర ముక్కలు చేసే మిషన్ నీ తరలిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి సిమెంటు ప్లాట్ఫారం మీద పడి వెనక తలకు గాయమైంది దీంతో భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు స్థానికులు తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు .మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే సారపాక లోని మరో ప్రమాదం చోటు చేసుకుంది అతివేగంతో లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు కాలేదని తెలిపారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.

*మణుగూరు/ కనకగూడెం ప్రభాత వార్త,జనవరి 8,*

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో కొలువై ఉన్న ఆదివాసి దేవత మావురాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ కుమార్,పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ఇక్బాల్ హుస్సేన్, నియోజకవర్గ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలెబోయిన తిరుపతయ్య,ఎర్ర సురేష్,తోలెం నాగేశ్వరరావు జలగం క్రిష్ణ,గోగ్గల రవి,లక్క శ్రీను,కరకపల్లి నాగేశ్వరరావు,భూక్యా రాందాసు,నాగేష్,శివరాత్రి సతీష్,సూర సంతోష్,పోలెబోయిన విష్ణుమూర్తి,మైపాతి శంకరయ్య,బడుగుల మధు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్పెషల్ అధికారి

*కారేపల్లి జనవరి 8 ప్రభాతవార్త*



పాఠశాలల్లో విద్యార్థులకు వంట చేసే ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని వంట విషయాల్లో ఏదైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని మండల స్పెషల్ అధికారి గంగాధర్ ఎంపీడీవో లు అన్నారు. సింగరేణి మండలం బాజూమల్లయ్య గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మండల ప్రత్యేక అధికారి, బి గంగాధర్ ఎంపీ డి వో జి సురేందర్ సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం లో భాగంగా విద్యార్థులకు దించే భోజనమును పరిశీలించి వంట చేయు వారికి సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం భోజనం ఉండాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

*కారేపల్లి జనవరి 8 ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ప్రభుత్వం అందజేయాల్సిన ఉపకార వేతనాలు టీజర్ రియంబర్స్మెంట్ను తక్షణమే అందచేయాలని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కార్యదర్శి మస్తాన్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులచే భారీ ప్రదర్శన మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి. జిల్లాలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని. శిథిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాలలు గురుకుల పాఠశాలలను హాస్టల్స్ గుర్తించి నూతన భవనాలను నిర్మించాలన్నారు.గురుకుల పాఠశాలలో సన్న బియ్యం పేరుతో , దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల విద్యార్థులు ఫుడ్ పాయిజన్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని. గత టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్లుగానే, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోసపూరితమైన హామీలతో గడుపుతున్నారని తెలిపారు.. ఇచ్చిన హామీలకు పూనుకోకపోగా తిరిగి విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ విద్యార్థులను భయాందోళనలకు గురిచేస్తూ కేసులు పెడుతూ అణచివేతతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరన్నారు.. విద్యారంగ సమస్యలను పరిష్కరించని పక్షాన పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శిదీళీగీ నాయకులు సంపత్, వెంకటేష్, రవి , పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



*ఎర్రుపాలెం, జనవరి 8, ప్రభాతవార్త:*

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ వెంకటేష్ సూచించారు. బుధవారం ఎర్రుపాలెంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ వెంకటేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు మాదక ద్రవ్యాల వైపు గాని వెళితే అది వ్యసనంగా మారి జీవితాన్ని సర్వనాశనం చేస్తుందని గుర్తుంచుకోవాలని కోరారు. మొదట మెల్లగా అలవాటై వ్యసనంగా మారి జీవితాలను దుర్భర స్థితికి మాదక ద్రవ్యాలు చేరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఎన్నారై సహకారంతో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు ఎంఈఓ



*కారేపల్లి జనవరి 8 ప్రభాతవార్త*

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని గ్రామీణ ప్రాంత విద్యార్థులే నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి జయరాజు అన్నారు. సింగరేణి మండలం మోకాళ్ళ రామయ్య గుంపు పాఠశాలలో విద్యార్థులకు ఎన్నారై గుగులోతు సుఖదేవ్ సహకారంతో బ్యాగులను అందజేయగా గుగులోతు తేజ నాయక్ మండల విద్యాశాఖ అధికారి జయరాజు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించే క్రమంలో ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపడుతుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పుస్తకాలు పంపిణీ తో పాటు మధ్యాహ్న భోజనం సమకూరుస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి జయరాజు ఎన్ఆర్ఐ తండ్రి గుగులోత్ తేజ్య నాయక్ కు శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ గుగులోత్ సక్రునాయక్,ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, సహ ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్, పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు, సుందర్ గారు, దశ్రు, రేగులగూడెం ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, గ్రామ నాయకులు సత్యనారాయణ, మునిరామ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటికి ముమ్మరంగా ఏర్పాట్లు

*కారేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త*

:ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారదర్శన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. భక్తుల కొంగు బంగారమై 200 సంవత్సరాల పైగా పూజలందుకుంటూ భక్తుల కోర్కెలు తీర్చుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం 10వ తేదీన ఉదయం నాలుగు గంటల 8నిమిషాల నుండి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వామికి అభిషేకం

*కారేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ శివాలయంలో బుధవారం సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు మాల ధారణలో ప్రతి బుధవారం అభిషేకాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ క్రమంలో మాల పూర్తైన తర్వాత సైతం అదే విధంగా అయ్యప్ప స్వామికి అభిషేకాల నిర్వహించాలని అయ్యప్ప భక్తులు నిశ్చయించుకున్నారు. ఇందులో భాగంగా అనేక రకాల పండ్ల రసాలు, పాలు, తేనె, పంచామృతాలతో అయ్యప్ప నామస్మరణ, భజనలతో అర్చకులు నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో అభిషేకం చేపట్టారు. ప్రతి బుధవారం ఆలయంలో అభిషేక కార్యక్రమం ఉంటుందని, భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బిజేపి మాజీ ఎంపి రమేష్ భిదురి

## యావత్ మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలి

*పెనుబల్లి, జనవరి 08, ప్రభాతవార్త*



వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజేపి మాజీ ఎంపి రమేష్ భిదురిని వెంటనే బిజేపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజేపి ఎంపి దిష్టిబొమ్మను దహనం చేసి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులపై కర్రతో, రాళ్ళతో, కుర్చీలతో దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజేపి నాయకులకు మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతో అర్ధమవుతోందన్నారు. బిజేపి అధిష్టానానికి మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీదురిని వెంటనే సస్పెండ్ చేసి, యావత్ మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



*పెనుబల్లి, జనవరి 08, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా రాగమయి లంకపల్లి, రామచంద్రాపురం, పెరికికుంట, భువన్నపాలెం, లింగగూడెం, పెనుబల్లి, గంగదేవిపాడు, జంగాల కాలని, చినియా తండా, తాళ్ళపెంట, టేకులపల్లి, సోమ్లా నాయక్ తండా, వియం. బంజర్, బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి, కుప్పెనకుంట్ల, ముత్తగూడెం, కొత్త కారాయిగూడెం, సూరయ్య బంజర్ తండా, రామచంద్రరావు బంజర్, మండాలపాడు, గొల్లగూడెం గ్రామాలలో మొత్తం 22 గ్రామాల్లో 12 లక్షల 71 వేల రూపాయలు విలువగల సీఎంఆర్ఎఫ్ 45 చెక్కులను ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సోమరాజు శీతారామారావు, పంది వెంకటేశ్వరరావు, పసుమర్తి విశ్వనాథ్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే ఫౌంటెన్ ప్రారంభం



*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*

తల్లాడ రింగ్ రోడ్డులో నిర్మించిన ఫౌంటెన్ పనులు పూర్తయ్యాయి. ఈ మేరకు గురువారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేత ఫౌంటెన్ ప్రారంభిస్తున్నట్లు ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి తెలిపారు. ఈ మేరకు ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి ఫౌంటెన్‌ను పరిశీలించారు.

## జేవిఆర్ ఓసి మేనేజర్ బదిలీ



*సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవా ర్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గని లో ఎస్ ఓ యం గా విధులు నిర్వహిస్తున్న నరసింహారావును మణుగూరు కె.పియూజీ మైన్కు బదిలీ చేస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. జేవిఆర్ఓసిలో దాదాపు 7 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించి సింగరేణిలో మంచి ఉద్యోగి గా పేరు తెచ్చుకున్నారని ఆయన బదిలీ అయివెళుతున్న సందర్భంగా జేవిఆర్ ఓసి లో బుధవారం ఏఐటీయూసీ సంఘ నాయకులు మరియు మైనింగ్ స్టాప్ సంయుక్తంగా ఆయనకు ఘనంగా శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుధాకర్ దార భీమయ్య సూర్య ప్రకాష్ రావు బి ఎన్ రావు వీరభద్రు కంచె శీను ఉపేంద్ర చారి జయరాజు కోన వెంకటేశ్వర్లు నాగార్జున తోపాటు మైనింగ్ స్టాప్ సూర్య ప్రకాష్ రావు జి నరసింహారావు బట్టి విక్రమార్క శేషప్ప శీను బాలు అజయ్ శివ మురళి ధీర చక్రపాణి రాజకుమార్ సురేష్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుమ్మలచే సొసైటీ కార్యాలయం ప్రారంభం



*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగదేవిపాడు సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన భవనాన్ని గురువారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారని సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు తెలిపారు. సొసైటీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్మించిన భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమానికి రైతులు, పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములు కావాలని వీరభద్రరావు కోరారు.

## నేడు మంత్రి తుమ్మలచే జక్కంపూడి విగ్రహానికి శంకుస్థాపన

*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో దివంగత జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నారని జక్కంపూడి తనయుడు జక్కంపూడి కిషోర్ తెలిపారు. గురువారం ఉదయం ప్రజల భాగస్వామ్యంతో విగ్రహం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. గత ఏడాది ఆగస్టు నెలలో అనారోగ్యంతో జక్కంపూడి మృతిచెందిన విషయం తెలిసిందే. రాజకీయాల్లో తుమ్మలకు ప్రధాన అనుచరుడిగా, మచ్చలేని నాయకుడిగా కొనసాగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, జక్కంపూడి అభిమానులు తరలిరావాలని కోరారు.

## వార్త కేలండర్‌ను ఆవిష్కరించిన ఆర్డిఓ

*కల్లూరు, జనవరి 08, ప్రభాతవార్త*

వార్త దిన పత్రిక కేలండర్‌ను బుధవారం కల్లూరు ఆర్డిఓ ఆఫీస్‌నందు ఆర్డిఓ ఎల్. రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త పేపర్‌లో వచ్చే కథనాలను, వార్తలతో ప్రజలకు ఎంతో స్పందన ఉందని, వార్త పేపర్ ఒక బ్రాండ్ అని, ప్రజలకు, అధికారులకు వారధిలా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా వార్త విలేకరి కాకిత రామారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆర్డిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో, ఏఓ, ఆఫీస్ సిబ్బంది, రాథోడ్



శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మేనేజర్ ని సన్మానించిన ఐ ఎన్ టి యూ సి నేతలు



*సత్తుపల్లి జనవరి 8 ప్రభాత వార్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ టూలో మైన్ ఎస్ ఓ యం మేనేజర్ గా పని చేస్తున్న నరసింహారావును మణుగూరు కెపియుజి మైన్కు సింగరేణి సంస్థ బదిలీ చేసింది. సత్తుపల్లి జేవిఆర్ఓసిలో వివిధ వాదాల్లో పనిచేసే మైన్ ఎస్ ఓ యం గా మణుగూరు బదిలీపై వెళ్తున్న నరసింహారావును జే వి ఆర్ ఓ సి లో బుధవారం కొత్తగూడెం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి సి బ్రాంచ్ సెక్రటరీ ఏ బట్టి విక్రమార్క అధ్యక్షతన ఫిట్ సెక్రెటరీ రామారావు ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న నరసింహారావుకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మైన్ మేనేజర్ గా వచ్చి ఏడేళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసి వారు ఏ హోదాల్లో ఉన్న ప్రొడక్షన్ గురించి సేఫ్టీ గురించి ఎల్లప్పుడూ ఆలోచించేవారు అని మేనేజర్ అయ్యాక మైన్ ప్రొడక్షన్ పెరిగిందని సేఫ్టీ మెరుగుపడిందని వారు మణుగూరు వెళ్ళిన తర్వాత కూడా ఇలానే ప్రొడక్షన్ పెంచుతూ సేఫ్టీ మెరుగుపరచాలని బట్టి విక్రమార్క రామారావు లు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ సెక్రెటరీ రావి నాగేశ్వరావు జాయింట్ సెక్రెటరీ నాగప్రసాద్ సీనియర్ నాయకులు చెన్నకేశవ ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రఘువీర్,ఐవీ రెడ్డి, సురేషు సందీపు, రఫీ దావోదు,శ్రీనివాస్ శ్రీనివాస చారి,దాసరి శ్రీనివాసు, రామచందర్ మురళి,గణేష్ శ్రీకాంత్ గోపి బాలకృష్ణ,వెంకటస్వామి, సతీషు కృష్ణ మోహిని ఎంఈ రావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఇళ్ల స్థలాల సాధనే లక్ష్యంగా పోరాటం సాగించాలి.

*వేంసూర్,జనవరి 8 ప్రభాతవార్త*

.పేదలంతా ఐక్యంగా ఇళ్ల స్థలాలు,ఇళ్ళు వచ్చేవరకు పోరాటాన్ని కొనసాగించాలని,సిపిఐ పార్టీ పేదలకు అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు.ఆరో రోజు వేంసూర్ లో జరుగుతున్న పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించి వారికి మద్దతుగా ఆయన ప్రసంగించారు.వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగసిరి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదలు ఇళ్లు లేక స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి యొక్క సమస్యలను గుర్తించి ప్రభుత్వ స్థలాలను గుర్తించి వారు గుడిసెలు వేసుకోవడం జరిగిందని,అట్టి గుడిసెలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పేదలు తలదాచుకోవడానికి ఇళ్లు లేక ఎండకి ఎండుతూ,వానకు తడుస్తూ,అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ భూములను కొంతమంది అక్రమార్కులు ఆక్రమించి ఉన్నారని ఇంకా వందలాది మందికి ఇళ్లు ఇచ్చే అవకాశం ఉన్న అట్టి భూములను బయటకు తీయకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇవ్వకుండా మోసం చేసిందని దండు ఆదినారాయణ విమర్శించారు.పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు వందలాది ఎకరాల భూములు దారా దత్తం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు గూడు ఇవ్వటంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.పేదలందరూ ఐక్యమై వేసుకున్న గుడిసెలను కాపాడుకుని పట్టాలు వచ్చేవరకు ఇళ్లు ఇచ్చే వరకు ఐక్యంగా పోరాడాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్కే.రంజాన్ బి.,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామలక్ష్మి,సూరమ్మ,లాల్ మహమ్మద్,వెంకటేశ్వరరావు,అంజమ్మ,చెన్నారావు,సీతమ్మ,బాలకృష్ణ,ఆదిలక్ష్మి విజయలక్ష్మి దుర్గమ్మ, సత్యనారాయణ,రామకృష్ణ పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి

## -వివిద వాసవి క్లబ్‌ల అధ్యక్షుల ప్రమాణస్వీకారం

*నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):*

సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి వాసవి భవన్ నందు వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా



రీజియన్ వన్,టూ నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి మండలాలకు సంభందించిన వాసవి క్లబ్స్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార మహోత్సవం, సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం, ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన వాసవి క్లబ్స్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. వాసవి



క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడుగా పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షులుగా కొత్త నవ్య, శ్రీకన్యకాపరమేశ్వరీ వాసవి క్లబ్ అధ్యక్షులుగా కొత్త శారదాదేవి, కపుల్స్ క్లబ్ అధ్యక్షులుగా మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, 2023 క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి రామశేషయ్య, 2020 నేలకొండపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులుగా కొత్త క్రాంతికిరణ్, ముదిగొండ వాసవి క్లబ్ అధ్యక్షులుగా గుండా అంజయ్య, వనిత వాసవి క్లబ్ ముదిగొండ అధ్యక్షులుగా వరలక్ష్మీ, నాయకులగూడెం వాసవి క్లబ్ అధ్యక్షులుగా వరగాని లక్ష్మీనారాయణ, కార్యదర్శులు, కోశాధికారుల తో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గౌతమ్ హైస్కూల్‌కు చెందిన



ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో 20మంది విద్యార్థులు, వసుంధర కళాశాలకు చెందిన దుర్గా మేడమ్ ఆధ్వర్యంలో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులను నిర్వాహకులుఅందచేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్‌గవర్నర్ మాశెట్టి వరప్రసాదు, క్యాబినెట్ ట్రెజరర్ దివాకర్‌గుప్తా, ఫాస్ట్ గవర్నర్ గెల్లా జగన్‌మోహన్‌రావు, జిల్లా ఆఫీసర్స్ రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, కొత్త రమేష్, షరాబు పవన్, తెల్లాకుల జయశ్రీ, ఒలేటి బాబూరావు, యాలాద్రి నర్సింహరావు, గళ్ళ మధు, తెల్లాకుల అశోక్, కురివేళ్ళ స్వాతి, బోనగిరి యుగంధర్, అత్తులూరి నాగలక్ష్మీ, దోసపాటి ఉషారాణి, గిరిజారాణి, కందిబండ వెంకటేశ్వర్లు, కొత్త కరుణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నాం

## -డిపివో పి.ఆశాలత

*నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):*

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని జిల్లా పంచాయతీ అధికారి పి.ఆశాలత వెల్లడించారు. బుధవారం బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంను ఆమె పరిశీలించారు. మంచినీటి వంపులను, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేవా అని ఆమె

పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కల్సి ఆమె సహపంక్తి భోజనం చేసారు. మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు ఆమె పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా విలేకరులతో డిపివో పి.ఆశాలత



మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. బ్యాలెట్ బాక్స్‌లు క్లీనింగ్ చేసి ఉంచామన్నారు. పేపర్‌ల ముద్రణ సైతం టెండరింగ్ పూర్తి చేసినట్లు ఆమె చెప్పారు. సర్పంచ్ పదవులకు వివిద రకాల 12 గుర్తులతో ముద్రణ చేసినట్లు చెప్పారు. ముద్రణను పోలీస్ బందోబస్తు, నోడల్ అధికారుల సమక్షంలో పటిష్ట భద్రత నడుమ



ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. జిల్లా పనుల వసూళ్ళల్లో రాష్ట్రంలో ఆరవ స్థానంలో ఉన్నట్లు ఆమె చెప్పారు. ఇప్పటి వరకు 40శాతం మాత్రమే పనులు వసూళ్ల చేసినట్లు చెప్పారు. ఫిబ్రవరి నాటికి నూరు శాతం పన్నులు వసూళ్ళు చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపివో సిహెచ్ శివ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్రసందర్శన

*కూసుమంచి, జనవరి 8 (ప్రభాతవార్త)*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట వ్యవసాయకళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు క్షేత్రసందర్శనలో భాగంగా ఖమ్మంజిల్లా కూసుమంచి మండలంలో పర్యటించారు. బుధవారం వారు మండలవ్యవసాయ అధికారిణి రామడుగు వాణి నేతృత్వంలో మండలంలోని కేశవాపురం గ్రామంలో చేపల పెంపకం, ఉత్పత్తి యూనిట్లను సందర్శించి వాటివివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంలో నెల్లూరి శేషగిరి అనే రైతు సాగుచేస్తున్న వివిధరకాల హైబ్రిడ్ మిర్చి రకాలను, టమాటా రకాలను, బొప్పాయి పంట సాగు విధానాలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఇంకా మిర్చిని ఆశించే తెగుళ్ళు, పురుగులు అయిన జెమినివైరస్, కాయకుళ్ళు, నల్లతామర పురుగులను గమనించి వాటికి యాజమాన్య పద్ధతుల గురించి బృందవర్చలు జరిపారు. టమాటాలో వచ్చే తెగుళ్ళు, పురుగుల నివారణ, మార్కెట్‌కు అనుగుణంగా సాగుచేయడం వంటి మెళకువలను తెలుసుకున్నారు. బొప్పాయిలో మల్చింగ్, బిందుసేద్యం పద్ధతులను గురించి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు రఘునాథపాలెం చెరుకూరి గ్రామంలో సేంద్రియపద్ధతిలో సాగుచేస్తున్న తీగజాతి కూరగాయలు క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలిసాగు, విధానాల్లో మెళకువలు రైతులతో చర్చించి తెలుసుకున్నట్లు వారు తెలిపారు. సూర్యాతండా




గ్రామంలో రైతులు సాగుచేస్తున్న కూరగాయ పెంపకంలో యాజమాన్య పద్ధతులను తెలుసుకున్నారు. ఈ క్షేత్రసందర్శన కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్, కళాశాల బోధనా సిబ్బంది, డాక్టర్ నాగాంజలి, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రామ్‌ప్రసాద్, డాక్టర్ రెడ్డిప్రియ, డాక్టర్ దీవక్‌రెడ్డి, డాక్టర్ శిరీష, ఏఈవో రవీందర్, ఆదర్శరైతు శేషగిరి, రాణాప్రతాప్, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## 10న ముగ్గులపోటీలు

*కూసుమంచి, జనవరి 8 (ప్రభాతవార్త) :*

కూసుమంచిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనవరి 10న తుంబూరి దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మండలనాయకులు తెలిపారు. మహిళలు ఎవరిముగ్గు, రంగులు వారే తీసుకుని రావాలని సూచించారు. ఈ పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# శ్రీస్వామి వారికి మంగళహారతులు సమర్పించిన భక్తులు

*నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):*



నేలకొండపల్లి లోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం నందు బుధవారం మంగళశాసన పాశురం, తిరుప్పావై ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారికి మహిళా భక్తులు మంగళహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):*

పశువైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటనారాయణ, జిల్లా పశుగణాభివృద్ధి సంయుక్త కార్యనిర్వాహణాధికారి డాక్టర్ కిశోర్ వెల్లడించారు. బుధవారం అప్పలనర్సింహపురం గ్రామం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ పశువైద్య శిబిరంలో 37 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 35 లేగదూడలను పశువైద్యులు పరిశీలించి ముర్రా జాతి లక్షణాలు గల ఒంగోలు జాతి దూడలు ఉన్నాయని గుర్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోనేష్ కుమార్, సూపర్‌వైజర్ శంకరయ్య, రామారావు, గోపాలమిత్రలు బోయపాటి నారాయణ, తాజ్‌పాషా, నాగేశ్వరరావు, నాగరాజు, పాండురంగయ్య, ఆంజనేయులు, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాటి ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



*నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):*

అమరజీవి సిపిఎం నాయకుడు చింతలపాటి రామారావు ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం బోదులబండ గ్రామం నందు సిపిఎం పార్టీ నాయకుడు స్వర్గీయ చింతలపాటి రామారావు పదవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాటి రామారావు స్థూపం వద్ద పలువురు సిపిఎం నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోదలబండ గ్రామ సిపిఎం నాయకులు చింతలపాటి భాస్కర్, కే.సీతారాములు, పొట్టపింజర వెంకటేశం, అనంతు ఎల్లయ్య, ఆలకుంట సీతారాములు, చింతలపాటి చలపతి, రామారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వార దర్శనం వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 10వ తేదీ ఉదయం 3 గంటలకు తమ వీధులలో అందరూ హాజరు కావాలని నిర్లక్ష్యంలో వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని మిథిలా స్టేడియం ప్రాంగణంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు విధులు కేటాయించబడిన వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు పదో తేదీ ఉదయం విధులలో చేరుకొని భక్తులు మరియు వీఐపీలు, వీవీఐపీలు వారి సెక్టార్లలో కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు.



వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా తొమ్మిదవ తారీకు సాయంత్రం తెప్పోత్సవం 10 వ తారీకు ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, అధికారులకు ఆర్డీఓ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ఈ సంవత్సరం ఏరు (రివర్) ఫెస్టివల్ ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కార్యక్రమం రూపొందించడం జరిగిందని 9, 10, 11 తేదీలలో సాయంత్రం గిరిజనులకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అలాగే ఆదివాసి గిరిజన వంటకాలు, గోదావరిలో బోట్ సౌకర్యం, ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియం పర్యాటకుల కోసం ప్రత్యేకంగా గోదావరి పక్కన ప్రత్యేక క్యాంపెయింగ్ ఏర్పాటు చేశామని, ఈ మూడు రోజులే కాకుండా ప్రతిరోజు నిర్వహించి మార్చి వరకు కొనసాగించేలా చేస్తున్నామని అన్నారు. రివర్ ఫెస్టివల్ లో ఆదివాసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళల ద్వారా ఆదివాసి వంటకాలు మరియు ఇతర కళాఖండాలు ఆదివాసి కల్చర్ కు సంబంధించిన వస్తువులు అమ్ముకొని వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు రివర్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ప్రతిభను చాటిన బేబీ మూన్ విద్యార్థులు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 8 :*



ఖమ్మం నగరంలోని బేబీమూన్ పాఠశాలకు చెందిన ఫస్ట్ క్లాస్ స్టూడెంట్స్ సోదరులైన ఎండి రయాన్, ఎండి అయాన్ ఇరువురు చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక రంగాలలో తమ అద్భుత ప్రతిభను చాటుతూ పలువురి ప్రశంసలను పొందుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఈనెల 5వ తేదీన జాతీయ కరాటే ఛాంపియన్షిప్ స్టార్ డ్రాగన్ కరాటే క్లబ్ వారు నిర్వహించిన కరాటే పోటీలో సోదరులు ఇరువురు తమ అత్యుత్తమ ప్రతిభను చాటి కరాటే పోటీలో ఎల్లో బెల్టు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపును పొంది ఔరా అనిపించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ.. గత 46 సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని అనేక రంగాలలో స్థిరపడేలాగా అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ గత 46సంవత్సరాల సుదీర్ఘకాలం నుంచి మా పాఠశాలలో విద్యనభ్యసించిన ఎందరో ఆణిముత్యాలాంటివిద్యార్థులు దేశ విదేశాల్లో పలు రంగాలలో పనిచేస్తూ తమ ప్రతిభ పాటవాలు ప్రపంచానికి చాటుతూపాఠశాల పేరు ప్రఖ్యాతులను ఖండాంతరాలలో కూడా విస్తరింపజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ చదువుతోపాటు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారిని మనస్ఫూర్వకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ అన్ని రంగాలలో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# వాసవి క్లబ్ అధ్యక్షునిగా నాగేశ్వరావు

*భద్రాచలం ప్రభాత వార్త:*



భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్షునిగా తోకల నాగేశ్వరావు ఎన్నికయ్యారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలోబుధవారం జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నెషనల్ సభ్యుల సమావేశంలో భద్రాచలం వాసవి క్లబ్ 2025 కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోకల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి శ్రీనివాస మూర్తి, కోశాధికారిగా గుడుమాసు వెంకట సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శి బండారు కృష్ణయ్య, రీజినల్ చైర్మన్ మనోహర్, మాజీ అధ్యక్షులు, వాసవియన్స్ పాల్గొన్నారు.

# హార్వెస్ట్ లో సంక్రాంతి ప్రీ వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 8, ప్రభాత వార్త:*



తెలుగువారింట సంక్రాంతి కొత్తసందళ్ళతో భోగి మంటలలో, బొమ్మ లకొలువులతో, రంగురంగుల రంగవల్లులతో, గొబ్బెమ్మలతో, హరిదాసు కీర్తనలతో సందళ్ళుజరుపుకోవడం ఆనవాయితీ. అదే సంబురాలను కొనసాగిస్తూ హార్వెస్ట్ యాజమాన్యం ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు , విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో సంబురాలను నిర్వహించారు.పాఠశాల ఆవరణను వివిధరకాల పూలతో అలంకరించారు. మామిడి తోరణాలతో, కొబ్బరాకులతో, పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఎర్రమట్టితో అలికి, తెల్లని ముగ్గులతో అలంకరించిన ఇంటిని, బొమ్మల కొలువులు, ఎడ్లబండిని, కోళ్ళను, పిల్లలచే హరిదాసు వేషధారణను మరియు గంగిరెద్దు విన్యాసాలను, గాలిపటాలను ఏర్పాటుచేసి పల్లె వాతావరణం ప్రతిబింబించే లాగా పాఠశాల ఆవరణను ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అందరూ కలసి సమూహంగా, ఎంతో సందడిగా చేసుకునే పండుగ. పోటీలు పడుతూ ముగ్గులు వేయడం, గాలిపటాలు ఎగురవేయడం, ఆటలు ఆడటం ఒక సమూహంగా చేసుకోవడం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. దానివల్ల సంబంధాలు బలపడతాయి. ఒంటరిగా సెల్ ఫోన్, టి.విల ముందు గడపడం వలన అటువంటి ఆనందం లభించదు. పిల్లల్ని ఒంటరిగా ఉండనీకుండా సమూహాలతో మమేకం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి ప్రైమరీ హెచ్.ఎమ్. మానస, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎక్కడిదొంగలక్కడే గప్‌చుప్

**కుట్టుమిషన్లకు కాళ్ళొలా వచ్చాయి**

**కార్యాలయానికి కన్నం వేసిందెవరు**

**ఇంటి దొంగలు పోలీస్‌కి చిక్కేనా**

**అందరూ శ్రీవైష్ణవులే..మరి**

**బుట్టలో రొయ్యలేవి ?**

*అశ్వారావుపేట-ప్రభాతవార్త*



అశ్వారావుపేట ఎంపిడిఓ కార్యాలయంలో మటుమాయమైన కుట్టు మిషన్ల కథ ఇంకా కంచికి చేరలేదు. ఎవడు పట్టుకుపోయాడో కనీసం ఆచూకీ కూడా చిక్కలేదు. ఇరవై రోజుల క్రితం ఇప్పుడున్న సిబ్బంది ఏవో సామాన్లను ఒకగదినుంచి మరోగదికి మారుస్తున్న వేళ.,విషయాన్ని పసిగట్టి ఖంగు తిన్నారు. ఒకటా రెండా 21 శాల్తీలు వాటి మోటార్లతో పాటు దోపిడీకి గురయ్యాయి. పాపం వీళ్ళకి ఏం చేయాలో పాలుపోలేదు. ఎందుకంటే బాధ్యత వీళ్ళమీద పడుతుంది కదా. దీంతో కొందరు మాజీలను ప్రశ్నిస్తే ఇందులో ఓ పెద్దమనిషి తలతిక్క సమాధానం చెప్పారట. "ఎవడు పట్టుకుపోయాడో నాకెలా తెలుస్తుందన్నారట" ఇది ఎంత బాధ్యతారాహిత్యం. విషయం ఇప్పుడు పోలీస్‌దాకా చేరింది. మాజీలను., ప్రస్తుత సిబ్బందిని పిలిచి ప్రశ్నిస్తున్నారు. విచారణాసామర్థ్యం మేరకు దొంగలెవరో చిక్కవచ్చు. ఐతే ఈ సంఘటన పూర్వాపరాలు మాత్రం అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. "మాజీలు" వారివారి స్వంత సామాన్ల తరలింపప్పుడు ఆ రవాణాకు పురమాయింపబడ్డ బయటివ్యక్తులెవరైనా పనిలో పనిగా పట్టుకుపోయారా ? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ ఇది హేతుబద్ధంగా లేదు. బయటివ్యక్తులు అంటే కూలీలో, లేదా ట్రక్కు డ్రైవర్లో అన్నమాట. వీళ్ళు "మాజీల" సామాన్లు తరలించడానికి ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చినప్పుడు.,వాళ్ళపక్కన మరి కార్యాలయ బాధ్యులెవరూ ఉండరా ? ఎవరూ లేకుండానే ఆఫీస్‌ని బయటివాళ్ళ ఇష్టారాజ్యానికి వదిలేసా_రా ? ఖచ్చితంగా అలా వదిలిపెట్టరు. కనీసం అటెండరో, వాచ్‌మేనో, ఆ వ్యక్తుల దగ్గర ఉండి పర్యవేక్షించాలా వద్దా ? బాధ్యతగల ప్రభుత్వ సిబ్బంది ఎవరూ ఈవిధంగా కార్యాలయాన్ని వదిలివేయరు. నిజంగా వదిలివేసి ఉంటే.,ఈ సిబ్బంది ఎంత గొప్పగా ఉద్యోగం చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆఫీస్‌లో విలువైన వస్తువులను అందునా పేద మహిళల ఆర్థిక స్వావలంబనకు ఉపకరించే వాటిని ఎవరు పట్టుకుపోతున్నారో కూడా తెలియనంత ఒంటిమీద స్పృహ కార్యాలయానికి ఎందుకు లేకుండా పోయింది. స్టాకు నిర్వహణ ఇంత అధ్వాన్నంగా ఇంత బలహీనంగా ఎందుకున్నది. అంటే ఈ ఎంపిడిఓ కార్యాలయం పనితీరు ఎప్పుడూ ఇలానే ఉన్నదా. ఈ సంఘటనతో వీళ్ళ సమర్థత ఇలా బయటపడిందా అనే విమర్శలు సహజంగానే వస్తాయి. ఎవరికి వాళ్ళు మాకు తెలియదంటే మాకు తెలియదంటూ తప్పించుకుంటున్నారు. "అందరూ శ్రీవైష్ణవులే మరి బుట్టలో రొయ్యలేమైనట్లు".

**స్టాకు నిర్వహణ ఇంత అధ్వాన్నమా**

పోయిన బిఆర్ఎస్ హయాంలోనే కుట్టుమిషన్లు ఇక్కడి కార్యాలయానికి వచ్చాయి. అంటే 2023 సాధారణ ఎన్నికలకు కాస్త ముందన్నమాట. ఆ స్టాకుని తీసుకున్న ఎంపిడిఓ ఆ తర్వాత పదవీవిరమణ పొంది వెళ్ళిపోయారు. సరిగ్గా ఆయన రిలీవ్ అవుతున్నసందర్భంగా అసలు కార్యాలయంలో ఏయే వస్తువులు ఎన్ని ఉన్నాయి ? అనే విషయాన్ని చార్జి తీసుకోబేయే వారు ఆరాతీయరా. స్టాకు పుస్తకాన్ని పరిశీలించరా. పదవినుంచి వెళ్లిపోతున్నవాళ్ళనుంచి చార్జి తీసుకునే అధికారులు చేయాల్సిన పని ఇదే కదా. తీరా వాళ్ళు వెళ్ళిపోయాక ఇప్పుడిలాంటి అవాంతరం వచ్చిపడింది. "మాకేం తెలుసు మేం వెళ్ళిపోయేప్పుడు మీకంతా సక్రమంగానే అప్పగించాం" అని వాళ్ళు ఒక్కమాట అంటే ప్రస్తుత సిబ్బంది ఏమైపోతారు. నిజంగా పోలీస్ విచారణ కోర్టు దాకా చేరుకుంటే ఇదే సాక్ష్యం నమోదవుతుంది. అప్పుడు ఖచ్చితంగా ఈ దొంగతనానికి ఇప్పుడున్న వాళ్ళే బాధ్యత వహించాల్సి ఉంటుంది. చార్జి పుచ్చుకునే అధికారులు రిలీవ్ అవుతున్న వారి నుంచి ఆ చార్జి వివరాలన్నీ నమోదు చేయడం, అందులో ఏదేని లోపాలుంటే రికార్డు చేయడం, ఇదంతా ప్రొసీజరే కదా. మావద్ద ఈ రివాజు లేదని, ఏదో మంచితనం మీద నోటిమాటతో చార్జి తీసేసుకుంటామని ప్రస్తుత ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ చెప్పగలరా. ఈ నిందకు రేపు మీరే బాధ్యతవహించాల్సి ఉంటుంది. ఎందుకంటే వెళ్ళిపోయిన వాళ్ళు ఈవిషయంలో మీకు ఎట్టిపరిస్థితుల్లోనూ సహకరించరు. సహకరిస్తే వాళ్ళు కూడా ఈ శాల్తీల మాయంపై